తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
30 ఏళ్ళ ప్రస్థానం వార్షికోత్సవం 1996 - 2026

# పెట్రోలు, డీజిల్ లేదు అనేది అవాస్తవం



-జిల్లాలో పెట్రోల్, డీజిల్ నిల్వలు సరిపడా ఉన్నాయి-జిల్లా జాయింట్ కలెక్టర్ గోవింద రావు

తిరుపతి కలెక్టరేట్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త : జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరత ఉందని సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు అవాస్తవ మని, పెట్రోల్, డీజిల్ నిల్వలు ప్రజలకు సరిపడా ఉన్నాయనీ జిల్లా జాయింట్ కలెక్టర్ గోవింద రావు పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ లోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లాలో డీజల్, పెట్రోల్ లభ్యత పై పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. జేసీ మాట్లాడుతూ... తిరుపతి జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరత ఉందని సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు అసత్యమని పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 185 పెట్రోల్ బంకులు ఉండగా, వాటిలో బిపిసిఎల్-48, హెచ్పిసిఎల్-50, ఐఓసిఎల్-68, నయారా-14, రిలయన్స్-5 ఉన్నాయి. ఈరోజు ఉదయం అందిన నివేదిక ప్రకారం జిల్లాలో పెట్రోల్ (మోటార్ స్పిరిట్) 1294 కిలోలీటర్లు, డీజిల్ (హెచ్ఎస్డి) 2102 కిలోలీటర్లు సరిపడా నిల్వలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో కనిపిస్తున్న సమస్యలు నిజమైన కొరత వల్ల కాకుండా, సోషల్ మీడియాలో వచ్చిన అపోహల కారణంగా ప్రజలు అవసరానికి మించి ఇంధనం కొనుగోలు చేయడం వల్ల తాత్కాలిక ఒత్తిడి ఏర్పడినట్లు వెల్లడించారు. ఐఓసిఎల్‌కు చెందిన 6 పెట్రోల్ బంకులు, హెచ్పిసిఎల్‌కు చెందిన 2 బంకుల్లో తాత్కాలికంగా డ్రై పరిస్థితి ఏర్పడినప్పటికీ, ఆయిల్ కంపెనీలతో చర్చలు జరిపి రేపు ఉదయం 11 గంటలలోపు పూర్తిగా సరఫరా పునరుద్ధరించబడుతుందని తెలిపారు. ప్రభుత్వం తరఫున ఇప్పటికే పలు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ప్రతి పెట్రోల్ బంక్ వద్ద రెవెన్యూ శాఖ నుంచి విఆర్ఓలు, పోలీస్ శాఖ నుంచి సిబ్బందిని నియమించడం జరిగిందనీ, జిల్లా కలెక్టర్, ఎస్పీ మరియు ఇతర అధికారులు పరిస్థితిని నిరంతరం పర్యవేక్షి స్తున్నారన్నారు. ఎవరైనా కృత్రిమ కొరత సృష్టించే ప్రయత్నం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆదివారం తాను స్వయంగా ఫీల్డ్‌లో పర్యటించి పరిస్థితిని సమీక్షి ంచి నట్లు తెలిపారు. కొన్ని చోట్ల ట్యాంకర్ సరఫరా సమయంలో తాత్కాలికంగా మూసివేసిన బంకులను వెంటనే తెరిపించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు పానిక్‌కు గురి కాకుండా, బాటిల్స్ లేదా టిన్నులతో ఇంధనం నిల్వ చేసుకునే ప్రయత్నం చేయవద్దని విజ్ఞప్తి చేశారు. సాధారణ అవసరాలకు అనుగుణంగా మాత్రమే ఇంధనం తీసుకోవాలని సూచించారు.

# అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి!





మృతి చెందిన అంబూరు సుజాత (35)

దొరవారిసత్రం, ఏప్రిల్ 26 ప్రభాతవార్త: చందనముడి గ్రామం లోని ఎస్సీ కాలనీకి చెందిన అంబూరు సుజాత (35) అనుమానాస్పదస్థితిలో శనివారం అర్ధరాత్రి మంటలు అంటుకుని కాలిపోయి మృతి చెందగా ఆదివారం వెలుగు చూసింది. ఈమె పెద్ద కుమారుడు సుధీర్ (22) తల్లిని కాపాడే ప్రయత్నంలో చేతులు కాలి గాయపడ్డాడు. స్థానికులు, పోలీసుల కథనం మేరకు వివరాలు చందనముడి ఎస్సీ కాలనీకి చెందిన బాలరాజు భార్య సుజాత ఎప్పటిలాగానే మంచంపై నిద్రిస్తున్న సమయంలో పరుపుకి మంటలకు అంటుకుని శరీరం అంతా కాలిపోయి తీవ్రంగా గాయపడింది. అక్కడే కింద పడుకుని నిద్రిస్తున్న ఇద్దరు కుమార్లు సుధీర్, విష్ణులు ప్రమాదం గుర్తించి మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో సుధీర్ రెండు చేతులు కాలి గాయపడ్డాడు. గాయపడిన ఆమెను స్థానికులు చికిత్స నిమిత్తం సూళ్లూరుపేటలోని ప్రైవేటుకు ఆసుపత్రికి తరలించారు. ఆమె పరిస్థితి విషమంగా ఉందని తెలపడంతో నెల్లూరులోని పలు ప్రైవేటు ఆస్పత్రికి తీసుకువెళ్లిన చేర్చుకోకపోవడంతో చివరికి నెల్లూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందిందని తెలిపారు. ఈమె మృతి పట్ల పలు అనుమానాలు మంటలకు అంటుకుని శరీరం అంతా కాలిపోయి తీవ్రంగా గాయపడింది. పడుకుని నిద్రిస్తున్న ఇద్దరు కుమారులు సుధీర్, విష్ణులు ప్రమాదం గుర్తించి మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో సుధీర్ రెండు చేతులు కాలి గాయపడ్డాడు. గాయపడిన ఆమెను స్థానికులు చికిత్స నిమిత్తం సూళ్ళూరుపేటలోని ఓ ప్రైవేటుకు తరలించారు. ఆమె పరిస్ తరలించారు. అక్కడ చికిత్స కాయిల్స్ మంచం మీద పడినందు పరుపుకు నిప్పంటుకుని మంటలు రేగి సుజాత కాలిపోయినట్ ఈమె మృతి పట్ల పలు అనుమానాలు తావిస్తున్నట్లు పోలీసులు అనుమానించడంతో క్లూస్ టీమ్‌తో ఆధారాల కోసం ఘటన స్థలంలో సేకరించే చర్యలు చేపట్టారు. నాయుడుపేట సీఐ సంగమేశ్వర రావు, స్థానిక ఎస్సై జీవీ చౌదరి ఘటన స్థలాన్ని సందర్శించారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పెట్రోల్, డీజిల్‌పై పొంతనలేని ప్రశ్నలు

-బంకుల మూతతో వాహనదారుల అవస్థలు



తిరుపతిలో పెట్రోల్, డీజిల్ లేక మూతపడిన బంకులు

తిరుపతి/చిత్తూరు-ప్రభాతవార్త న్యూస్ బృందం: తిరుపతి జిల్లాలో ఆదివారం ఉదయం నుండి అనేక ప్రాంతాల్లో, ముఖ్యకేంద్రాల్లో పెట్రోల్ బంకుల మూసివేతపై జనం గగ్గోలుపెడుతుండగా జిల్లా అధికారులు మాత్రం పొంతనలేని సమాధానాలతో వాహనదారుల ఓపికను పరీక్షిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా పుణ్యక్షేత్రం తిరుమలలో, యాత్రాస్థలం తిరుపతి నగరంలో దాదాపు అనేక పెట్రోల్ బంకులు మూతబడ్డాయి. ఆదివారం ఉదయం నుండి బంకుల్లో పెట్రోల్,డీజిల్ పట్టకపోగా ఈ ప్రభావం మధ్యాహ్నానికి తీవ్రంగా చూపింది. అయితే చాలావరకు బంకుల్లో పెట్రోల్,డీజిల్ లేదనేది సిబ్బంది వాదనలు. పశ్చిమాసియా దేశాల్లో కొనసాగుతున్న యుద్ధం ప్రభావంతో పరిస్థితులు దారుణంగా మారుతున్నాయి. ఇరాన్‌పై అమెరికా,ఇజ్రాయిల్ దేశాలు విరుచుకు పడటంతో ప్రధాన చమురుసరఫరా జరిగే హార్మూజ్ జలసంధి మూసివేతతో ఇప్పటికే వంటగ్యాస్ కొరతతో సామాన్యులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాజాగా ఆ ప్రభావం పెట్రోల్,డీజిల్‌పై పడింది. తిరుమలకొండపై ఎఎన్‌సి కాటేజీల ప్రాంతంలో ఉన్న ఐఓసి పెట్రోల్ బంకు, బాలాజీనగర్ సమీపంలోని హెచ్‌పి పెట్రోల్ బంకులు పెట్రోలు, డీజిల్ లేక మూసివేశారు. ఒక్కసారిగా ఆదివారం ఉదయానికి ఈ రెండు బంకులు నోస్టాక్ బోర్డుపెట్టి బారికేడ్లు అడ్డుగా పెట్టేయడంతో యాత్రికులు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారు. ఆదివారం ఉదయం నుండి సాయంత్రం వరకు తిరుమలలో పెట్రోల్ బంకులు తెరచుకోలేదు. ఒక్కసారిగా ఆదివారం ఉదయం నుండి తిరుమలలో రెండు పెట్రోల్ బంకులు, తిరుపతిలో వరదరాజనగర్, తిరుమలబైపాస్‌రోడ్డు, తిలక్‌రోడ్డు, టిపి ఏరియా, ఏఐఆర్ బైపాస్ మార్గం, చంద్రగిరి, రేణిగుంట మార్గాల్లోని మెజారిటీ బంకులు నో స్టాక్ బోర్డులు పెట్టడం వాహనదారులను ఆందోళనకు గురిచేసింది. ఈ బంకులు మూసివేయడంతో స్థానికులేగాక యాత్రికులు కూడా ఇబ్బందులు పడుతున్నారు. బంకుల ముందు తాళ్ళుకట్టి, ఇనుప బారికేడ్లు పెట్టేసి నో స్టాక్ బోర్డులు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా పెట్రోల్, డీజిల్ సరఫరాలో ఏర్పడిన అంతరాయం తీవ్ర ఇంధన సంక్షోభానికి దారితీస్తోంది. ఈ కొరత రానున్న రోజుల్లో మరింత జఠిలంగా మారే ప్రమాదం ఉందని బంకుల యజమానులు చెబుతున్నారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందుతున్నాయో లేదో నిర్ధారించడానికి తిరుపతి పట్టణంలోని పలు పెట్రోల్ బంకులపై జిల్లా సంయుక్త కలెక్టర్ ఆర్. గోవిందరావు ఆదివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పలు పెట్రోల్ బంకులను సందర్శించి అక్కడి నిర్వహణ, ఇంధన నాణ్యత, కొలతల సరిగ్గా ఉన్నాయా అనే అంశాలను పరిశీలించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పెట్రోల్, డీజిల్ సరఫరా నిరంతరంగా, పారదర్శకంగా జరగాలని సంబంధిత నిర్వాహకులకు ఆదేశించారు. ఇంధన సరఫరాలో నాణ్యత, కొలతలలో ఎలాంటి లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వినియోగదారుల హక్కులను కాపాడడం ప్రతి బంక్ యజమాని బాధ్యత అని స్పష్టం చేశారు.

## సుగుణమ్మా....
# చిరునామా ఎక్కడమ్మా!

-పచ్చదనం సుందరీకరణ కార్పొరేషన్ చైర్‌పర్సన్‌గా తిరుపతిలోనే మకాం
-అమరావతిలో కుర్చీఖాళీ



మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ

ప్రభాతవార్త- తిరుపతి: పేరుకే ప్రాధాన్యతలేని నామినేటెడ్ పదవి ఇచ్చారనేది తెలుగుదేశం పార్టీ వర్గాల్లో తొలినుండి చర్చ, రచ్చ జరుగుతున్నా అందుకు తగ్గట్లు మాజీ ఎమ్మెల్యే మన్నూరు సుగుణమ్మ కూడా తన స్థావరాన్ని ఏకంగా తిరుపతికే పరిమితమై పోయారనేది వినిపిస్తోంది. 2024లో టిడిపి కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో పలు నామినేటెడ్ పదవుల భర్తీలో తిరుపతి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మకు పచ్చదనం సుందరీకరణ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ పదవిని ప్రభుత్వం కట్టబెట్టింది. అయితే ఈ పదవిలో ఆమె తొలినుండి ఇమడలేక అటు నిధులు లేక నిరుత్సాహంలో కొట్టుమిట్టాడుతోంది. తాత్కాలికంగా ఆమె తిరుపతి ఇన్‌చార్జిగా కొనసాగుతున్నారు. ఆమె అమరావతిలో ఛైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించి ఏడాది కావస్తున్నా తగిన గుర్తింపు పొందలేదు. 2025 మే నెల 19 వ తేదీన విజయవాడలో అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. అయితే ఇప్పటి వరకు ఆమె ప్రత్యేకంగా ఎలాంటి కార్యక్రమాలు చేపట్టలేదని పార్టీ వర్గాలు బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నారు. ఆమెకు సిఎం చంద్రబాబు ఇచ్చిన రాష్ట్ర స్థాయి బాధ్యతకు న్యాయం చేయకుండా పార్టీలో తిరుపతి ఇన్‌చార్జి పదవి కోసం పైరవీలు చేసుకుంటున్నారు. వర్గ రాజకీయాలు నడుపుతూ పార్టీకి నష్టం కలిగిస్తున్నారని ప్రత్యర్థులు అంటున్నారు. ఆమెకు ఇప్పటికే కార్పొరేషన్ పదవి ఇవ్వడంతో తిరుపతి ఇన్‌చార్జి పదవి మరొకరికి ఇస్తారని పార్టీలో చర్చనీయాంశం. జిల్లా ఇంచార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆశీస్సులతో యువ నాయకుడు జె బి శ్రీనివాస్ గట్టిగా ప్రయత్నిస్తున్నారు. అలాగే మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కోడూరు బాల సుబ్రమణ్యం, విద్యా సంస్థల అధిపతి ప్రణీత్ కూడా ఇంచార్జి పదవి రేసులో ఉన్నారు. నవ్యాంధ్రప్రదేశ్‌లో నగరాల అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, సుందరీకరణ కార్యక్రమాలను సమగ్రంగా అమలు చేయడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ముఖ్యమైన సంస్థల్లో ఆంధ్రప్రదేశ్ అర్బన్ గ్రీనింగ్, బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ఒకటి. ఈ సంస్థ నగరాల్లో పచ్చదనం పెంపొందించడం, జీవన ప్రమాణాలను మెరుగుపరచడం, ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడం వంటి లక్ష్యాలతో పనిచేస్తోంది. ప్రధానంగా పట్టణ ప్రాంతాల్లో పర్యావరణ సమతుల్యతను కాపాడటం కోసం స్థాపించబడింది. వేగంగా జరుగుతున్న నగరీకరణ వల్ల తగ్గుతున్న పచ్చదనం, పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించేందుకు ఈ సంస్థ కీలక పాత్ర పోషిస్తోంది. నగరాల్లో భారీ స్థాయిలో మొక్కలు నాటడం రోడ్ల పక్కన అవెన్యూ ప్లాంటేషన్‌పార్కులు, గ్రీన్ బెల్ట్ అభివృద్ధి సరస్సులు, కాలువల సుందరీకరణ పట్టణ ప్రాంతాల్లో గాలి నాణ్యత మెరుగుదల ప్రజల్లో పర్యావరణ అవగాహన పెంపొందించడం చేయాల్సి ఉంది. అయితే సుగుణమ్మకు సంస్థ పట్ల సరైన అవగాహన కూడా లేనట్టు ఉందని అంటున్నారు. ఆమె తిరుపతి నగరానికి ఇక్కడి రాజకీయాలకు పరిమితం అయ్యిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. మరీ ఆమె తిరుపతికే పరిమితమై పోతారా ?ఇచ్చిన పదవికి న్యాయం చేస్తారా అనేది నిర్ణయం ముందుముందు తేలిపోనుంది.

## దొంగతనాల కట్టడిపై....
# ప్రత్యేక పోలీస్ నిఘా

ప్రజలు సైతం తగిన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా దొంగతనాలు అరికట్ట వచ్చు : ఎస్పీ తుషార్



ఎస్పీ తుషార్ దూడి

చిత్తూరు, ఏప్రిల్ 26 ప్రభాతవార్త: వేసవి సెలవులు ప్రారంభమైన నేపథ్యంలో జిల్లాలో దొంగతనాలను కట్టడి చేయడంపై ప్రత్యేక నిఘా వుంచినట్లు ఎస్పీ తుషార్ దూడి పేర్కొన్నారు. వేసవి సెలవుల్లో అనేక కుటుంబాలు పుణ్యక్షేత్రాలు, పర్యాటక ప్రాంతాలకు ప్రయాణాలు చేసే నేపథ్యంలో ఖాళీగా వున్న ఇళ్ళను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలు జరిగే అవకాశాలు అధికంగా వున్నాయని పేర్కొన్నారు. ఇటీవల రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో నమోదైన దొంగతనం ఘటనలను దృష్టిలో వుంచుకుని జిల్లా వ్యాప్తంగా పోలీసులు ప్రత్యేక నిఘా చర్యలను చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజలు సైతం తగిన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ఇలాంటి నేరాలను సమర్థవంతంగా నిరోధించవచ్చున న్నారు. ప్రజలు ఇళ్ళల్లో నగదు, బంగారం వంటి విలువైన వస్తువులను నిల్వ వుంచకుండా బ్యాంకు లాకర్లలో భద్రపరచాలన్నారు. అలాగే ప్రయాణాలకు ముందు సమీప పోలీస్ స్టేషన్లకు సమాచారం అందించాలని, తద్వారా ఎల్‌హెచ్ఎంఎస్(లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం) ద్వారా మీ ఇంటిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడంతో పాటు ఆ ప్రాంతంలో బీట్ పెట్రోలింగ్‌ను సైతం పెంచబడుతుందన్నారు. అలాగే ఇంటి వద్ద సిసిటివి కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా భద్రతను మరింత బలోపేతం చేసుకోవచ్చునన్నారు. ఇళ్ళపై(మిద్దె)పై నిద్రించే వారు ఇంటికి తాళాలు వేసి వాటిని తమ వద్ద వుంచుకుని అప్రమత్తంగా వుండాలన్నారు. మీ ప్రయాణ వివరాలను నమ్మకమైన పొరుగువారికి లేదా బంధువులకు తెలియజేయాలన్నారు. అలాగే ఇంటి తలుపులు, కిటికీలు పూర్తిగా సురక్షితంగా లాక్ చేసినట్లు నిర్ధారించుకోవాలన్నారు. అవసరమైతే ఆటోమెటిక్ లాకింగ్ సిస్టంలు లేదా అలారం వ్యవస్థలను వినియోగించాలన్నారు. బ్యాంకులు, ఎటిఎంలు, బంగారు దుకాణాలు హైక్వాలిటీ సిసిటిడి కెమెరాలను ఏర్పాటు చేసి అవి నిరంతరం పని చేస్తున్నాయో లేదో పర్యవేక్షించాలన్నారు. అలాగే ఎటిఎం కేంద్రాల్లో రాత్రి సమయాల్లో సెక్యూరిటీ గార్డులను తప్పనిసరిగా నియమించాలన్నారు. అలాగే అనుమానస్పద కదలికలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

అలాగే బస్సులు, రైళ్ళు వంటి ప్రజా రవాణాలో ప్రయాణించే సమయంలో వ్యక్తిగత సామాన్లు, నగలు జాగ్రత్తగా సంరక్షించుకోవాలన్నారు. అపరిచితులు ఇచ్చే ఆహార పదర్థాలు స్వీకరించకూడదన్నారు. అలాగే ఇంటి బయట నిద్రించే వారు అభరణాలు ధరించకుండా వుండటం మంచిదన్నారు. అలాగే ఎద్దైనా అనుమానాస్పద పరిస్థితి కాని, అత్యవసర పరిస్థితి కాని ఎదురైన వెంటనే డయల్ 112 లేదా చిత్తూరు పోలీసు వాట్సాప్ నెంబర్‌కు సమాచారం అందించాలన్నారు. ప్రజల సహకారం లేకుండా నేర నియంత్రణ సాధ్యం కాదని, ప్రజల అప్రమత్తతే వారి ఆస్తి రక్షణకు ప్రధాన ఆధారం అని ఎస్పీ తుషార్ దూడి పేర్కొన్నారు

## విషాహారం తినటం వల్లనే....
# పశువులు వరుస మరణాలు!

ముచ్చివోలు పశువైద్య శిబిరంలో డాక్టర్లు వెల్లడి





పశు వైద్య శిబిరంలో టీకాలు వేస్తున్న డాక్టర్లు

శ్రీకాళహస్తిరూరల్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి మండలం ముచ్చివోలు గ్రామంలో పశుసంవర్ధక శాఖ డాక్టర్ సునీతాజ్ వారి సిబ్బంది ప్రత్యేక వైద్యశిబిరం ఆదివారం నిర్వహించారు. ముచ్చివోలు గ్రామంలోలో పశువులు అంతుచిక్కని వ్యాధితో మృతి చెందుతున్నట్లు గుర్తించిన డాక్టర్ సునీతాజ్ మూడు రోజులుగా గ్రామానికి రోడ్డు వేసుకున్నారు. ప్రతి రోజూ అక్కడకు వెళ్ళి రైతులకు అవగాహన కల్గిస్తున్నారు. అయితే శనివారం పశువులకు పోస్టుమార్టం నిర్వహించిన డాక్టర్ విషాహారం తినటం వల్లనే ఇలా జరుగుతుందని గుర్తించారు. ఈ విషయాన్ని గ్రామస్తులకు, పాడి రైతులకు వివరించారు. ఆదివారం ఉదయం నుంచి ఆమె గ్రామంలో తిష్టవేసి పాడిరైతులతో చర్చించారు. ఎలా చనిపోతున్నాయని అడిగి తెలుసుకున్నారు. రైతులు హఠాత్తుగా పశువులకు కడుపు ఉబ్బరం, నోటి నుంచి నురగ కారటం, కళ్ళు నీలం రంగులో మారటం వైద్యసదుపాయం అందించే లోపల మృతి చెందుతున్నట్లు వివరించారు.

**నామకర్రలు తినడం వల్లనే మృతి:**

ఇక్కడ పశువులు మృతి చెందటానికి పోస్టుమార్టం నిర్వహించిన డాక్టర్ ఎస్ సునీతాజ్ పశువులు 'నామ కర్రలు' మేయటం వల్లనే క్రమంగా శరీరంలో విషం చేరి పశువులు చనిపోతున్నట్లు రైతులకు వివరించారు. కాబట్టి కొంత కాలం పాడి రైతులు తమ పశువులను నామకర్రలు ఉన్న పొలాల్లోమేతకు పంపవద్దని డాక్టర్ సూచించారు. అయితే పశువులకు సమస్యను గుర్తించిన వెంటనే సచివాలయంలో ఉన్న ఏహెచ్‌ఏ ప్రాథమిక చికిత్స ఇవ్వటం జరుగుతుందని వివరించారు. ఇక శ్రీకాళహస్తిలోని అసిస్టెంట్ డైరెక్టర్ గోవిందరాజులు, భాస్కర్ సూచనల మేరకు మండలం లోని పలు గ్రామాల్లో వారం రోజులుగా గొంతువాపు వ్యాధి టీకాలు వేస్తున్నామని డాక్టర్ ఎస్ సునీతాజ్ వివరించారు. పశు సంపదను కాపాడటానికి రక్షించటానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఈ సీజన్‌లో వచ్చే వ్యాధులను గుర్తించి ముందు జాగ్రత్తగా వైద్య సదు పాయాలు కల్పిస్తూ పాడి రైతులకు అవగాహన కల్గిస్తున్నామని వివరించారు. ఈ అవగాహన సదస్సులో గ్రామానికి చెందిన యూనిట్ ఇన్‌చార్జి సరసయ్య, బూత్ ఇన్‌చార్జి పుల్లూరు మురళీ మోహన్‌రెడ్డి, బూత్ కో-కన్వీనర్ శానం పూరి నారాయణ, వయ్యాల మనోహర్ రెడ్డి, పజలాజి మునిరామయ్య, కర్నాటి గురు నాథం, ఎం.నాగరాజు రెడ్డి, బ్రరెపెంచల్‌రెడ్డి, చిట్యాల వెంకట సుబ్బయ్య, అక్కుపల్లి మునలయ్య, బొక్కసం రామయ్యల పర్యవేక్షణలో రైతు సదస్సును నిర్వహించి అవగాహన కల్పించారు.

# మంగంపేట హైవేలో ఘోర రోడ్డు ప్రమాదం

-ఇరువురు మృతి...కేసు నమోదు చేసిన పోలీసులు



మృతి చెందిన నరసింహులు

ఓబులవారిపల్లి, ఏప్రిల్ 26ప్రభాతవార్త : కడప-చెన్నై ప్రధాన రహదారి ఓబులవారిపల్లి మండలం మంగంపేట గల్లా పెట్రోల్ బంకు ఆవరణంలో మంగంపేట గ్రామానికి చెందిన మంగారపు నరసింహులు 50 సంవత్సరాలు ఉప్పర నరసింహులు 35 సంవత్సరాలు రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు ఓబులవారిపల్లి ఎస్సై మహేష్ నాయుడు తెలిపారు. ఆయన కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. శనివారం రాత్రి పలవరేజింగ్ మిల్లు సొంత పనులు ముగించుకుని తిరిగి ఇంటికి వెళ్లేందుకు రోడ్డు దాటుతుండగా తిరుపతి నుంచి కడపకు వెళుతున్న పెళ్లి బస్సు బైకులో వెళుతున్న మృతులును ఢీకొనడంతో బైక్‌లో ఉన్న మంగారపు నరసింహులు అక్కడ అక్కడే మృతి చెందగా, తీవ్ర గాయాలలైన ఉప్పర నరసింహులు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలనుకున్నాయన్నారు. కేసు నమోదు చేసి శవపరీక్ష కోసం కోడూరు ప్రభుత్వ ఆసుపత్రికి శవాలను తరలించినట్లు ఆయన తెలిపారు...

**మంగంపేటలో అలుముకున్న విషాదఛాయలు:**

మంగంపేట గ్రామానికి చెందిన ఇరువురు యువకులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి మంచికి మానవత్వానికి మారుపేరుగా ఉండడంతో పాటు జనసేన పార్టీలో కీలక పాత్ర పోషిస్తూ మంగంపేటలో పవన్ కళ్యాణ్ అభిమానిగా జనసేన పార్టీకి విజయానికి ఎంతగానో దోహద పడినట్లు పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. వీరి మృతి దురదృష్టకరమని వీరిని చూసిన ప్రతి ఒక్కరూ కంటతడి పెట్టుకుని బోరును విలపించారు.

# సామాన్య ప్రజల భద్రతే ధ్యేయం

-సేఫ్ తిరుపతి ప్రధాన లక్ష్యంలో ఎస్పీ సుబ్బరాయుడు





తిరుపతి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రజలకు భద్రత కల్పించడమే ధ్యేయంగా తిరుపతి జిల్లా పోలీసులు దృఢమైన చర్యలతో ముందుకు కొనసాగుతున్నారు. సాధారణ తనిఖీలే కాకుండా, నేరాలను అరికట్టే లక్ష్యంతో చేపట్టిన సమగ్ర కార్డన్ సెర్చ్ వజ్రప్రహార్ ఆపరేషన్ నిర్వహించారు. తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బ రాయుడు ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా శాంతి భద్రతలను కట్టుదిట్టం చేయుటకు పోలీసులు ఏకకాలంలో విస్తృతంగా కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. తిరుపతి, తిరుచానూరు, దామినేడు, రేణిగుంట పోలీస్ స్టేషన్ పరిధిలోని తారకరామ నగర్ తదితర ప్రాంతాలలో ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. తిరుచానూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని దామినేడు ప్రాంతంలో ఉదయం 4 గంటల నుండి సుమారు 3వేల గృహాలలో నివసిస్తున్న 8వేల మంది వివరాలను సేకరించారు. సరైన పత్రాలు లేని 55 వాహనాలను స్వాధీనం చేసుకుని పరిశీలిస్తున్నారు. అదేవిధంగా 20 మంది అనుమానితులను అదుపులోకి తీసుకుని వారి గత నేర చరిత్రను పరిశీలిస్తున్నారు. రేణిగుంట పోలీస్ స్టేషన్ పరిధిలోని తారకరామ నగర్ ప్రాంతంలో సుమారు 10వేల గృహాలలో 20వేలమంది నివసిస్తున్నట్లు గుర్తించారు. ఇక్కడ 169 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని వాటి రికార్డులను పరిశీలిస్తు న్నారు. 18 మంది అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారణ కొనసాగిస్తున్నారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలపై కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేసి, అనుమానితులపై విచారణ చేపడుతున్నారు. ప్రజలతో మమేకమైన పోలీసులు ఇది కేవలం తనిఖీలకే పరిమితం కాకుండా, ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను తెలుసుకునే ప్రయత్నంగా కొనసాగింది. తిరుపతి పరిధిలో వివిధ ప్రాంతాల నుండి వచ్చి జీవనం సాగిస్తున్న వారి మధ్య దాగి నేరాలకు పాల్పడే వ్యక్తులను గుర్తించడం ఈ ఆపరేషన్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ప్రతి పోలీస్ అధికారి తమ పరిధిలో అవసరమైన చోట వెంటనే ఆపరేషన్లు నిర్వహించాలని, అనుమానాస్పద ప్రాంతాలను పూర్తిగా నియంత్రణలోకి తీసుకోవాలని సూచించారు. అదనపు ఎస్పీలు రవిమనోహరాచారి, శ్రీనివాసులు, డిఎస్పీలు భక్తవత్సలం, ప్రసాద్, శ్యామ్‌సుందర్, సిఐలు పివిఎస్ రామకిశోర్, శ్రీనివాసులు, రామకృష్ణ, మద్దయ్యాచారి, ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల భాగస్వామ్యంతోనే జనగణన

**-జనగణన 5కె రన్ ప్రారంభించిన ఎమ్మెల్యే గురజాల**

చిత్తూరు, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:



ప్రజల భాగస్వామ్యంతోనే జనగణన 2027 విజయవంతం అవుతుందని, ప్రతి ఒక్కరు స్వీయ గణన చేసుకుని జనగణనకు పూర్తి సహకారం అందించాలని ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు పిలుపునిచ్చారు. జనగణన 2027లో భాగంగా స్వీయ గణనపై అవగాహన కల్పించడానికి చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం చిత్తూరు గాంధీ విగ్రహం కూడలిలో నిర్వహించిన 5కె రన్ కార్యక్రమంను ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు, మున్సిపల్ కమీషనర్ నరసింహ ప్రసాద్‌లు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన జనగణన 2027 కార్యక్రమంను విజయవంతం చేయాల్సిన బాధ్యత అందరిపై వుందన్నారు. ప్రజలకు మెరుగైన మౌళిక వసతుల కల్పన, ఎస్సీ, ఎస్టీ, ఇతర సామాజిక వర్గాలకు రిజర్వేషన్లు, అసెంబ్లీ, పార్లమెంటు నియోజకవర్గాల పునర్విభజన, రిజర్వేషన్ల కోసం జనగణన ఎంతో ముఖ్యమన్నారు. ప్రస్తుత జనగణనలో భాగంగా ఏప్రిల్ 16 నుండి 30వ తేదీ వరకు స్వీయ గృహ గణన ప్రజలకు అందుబాటులో వుందన్నారు. స్వీయ గణనలో ప్రజలు సొంతంగా వెబ్‌సైట్ ఓపెన్ చేసి వివరాలు నమోదు చేసుకోవచ్చునన్నారు. ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు, మున్సిపల్ కమీషనర్ నరసింహప్రసాద్‌లతో పాటు మున్సిపల్ అధికారులు, ప్రజలు 5కె రన్‌లో ఉత్సాహంగా పాల్గొన్నారు. చిత్తూరు గాంధీ విగ్రహం నుండి ప్రారంభమైన ఈ 5కె రన్ పివికెఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ ఛైర్మన్ త్యాగరాజన్, మాజీ డిప్యూటీ మేయర్ రాజేష్‌కుమార్ రెడ్డి, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ లోకేష్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ నాగేంద్ర, ఇతదితరులు పాల్గొన్నారు.

## సిఎంను కలసిన బోర్డుసభ్యురాలు వసంతమ్మ

కుప్పం, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:



సిఎం చంద్రబాబునాయుడును కాణిపాకం బోర్డు సభ్యురాలు వసంతమ్మ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. కుప్పం మండల ం జరుగు గ్రామంలో నిర్వహించే కురబ కులస్తుల జాతర అయిన శ్రీ తోడేళ్ల రాయస్వామి జాతరకు రావాలని ఆమె సిఎం చంద్రబాబుకు పత్రిక అందించి ఆహ్వానించారు. జాతర గురించి సిఎంకు వివరించారు. వీలుంటే జాతరకు వస్తానని సిఎం తెలిపారని వసంతమ్మ పేర్కొన్నారు.

## తల్లిదండ్రుల సహకారంతోనే ఉత్తమ ఫలితాలు

**- హాకింగ్స్ స్కూల్ ఛైర్మన్ హాఫీజ్**

కుప్పం, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:




తల్లిదండ్రుల సహకారంతోనే ఏటా సిబిఎస్ఇ ఫలితాల్లో వ oదశాతం ఉత్తీర్ణత సాధిస్తున్నట్లు హాకింగ్స్ స్కూల్ ఛైర్మన్ ఎస్‌డి హాఫీజ్ పేర్కొన్నారు. ఆదివారం పాఠశాలలో పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌ను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన విద్యార్థుల తల్లిదండ్రులను ఘనంగా సత్కరించి జ్ఞా పికలు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ నాణ్యమైన విద్యాబోధన అందించడమే తమ ప్రధాన ధ్యేయమన్నారు. విద్యార్థులు అనతికాలంలోనే ఉన్నతస్థాయికి చేరుకోవాలన్నారు. ఈసందర్భంగా సీనియర్ యుజి గ్రాడ్యుయేషన్ డేను ఘన ంగా నిర్వహించారు. పిల్లల సా oస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ షబ్బీర్, హెచ్‌ఎం మిల్లర్, వైస్‌హెచ్‌ఎం అరుణాసింగ్ చౌహాన్, కిండర్ గార్టెన్ కోఆర్డినేటర్ నదియా, గౌతమన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అన్నక్యాంటీన్‌కు నీటిశుద్ధియంత్రం వితరణ

శాంతిపురం, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :




మండల కేంద్రమైన శాంతిపురంలో ఇటీవలే నూతనంగా అన్న క్యాంటీన్‌ను ప్రారంభించిన విషయం విదితమే. అన్న క్యాంటీన్‌కు వచ్చే ప్రజలకు శుద్ధ జలాలు అందించాలని కుప్పం శ్రీ తిరుపతి గంగమ్మ ఆలయ ఛైర్మన్ బిఎంకె రవిచంద్రబాబు, కుప్పం పాతపేట శ్రీ సోమేశ్వరస్వామి ఆలయ అర్చకులు సత్యనారాయణస్వామి ముందుకు వచ్చారు. ముప్పై వేల విలువ చేసే నీటి శుద్ధి యంత్రాన్ని అన్న క్యాంటీన్‌కు తమవంతు వితరణగా అందించారు.

## ఘనంగా వాసవి జయంతి వేడుకలు

శాంతిపురం, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:



మండలంలోని రాళ్లబూదుగూరులోని శ్రీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో వాసవి జయంతిని ఆర్యవైశ్యులు ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి అభిషేకాలు, ప్రత్యేకాలంకరణలు నిర్వహించారు. ఆలయం వద్ద భక్తులకు నిర్వాహకులు అన్నదానం జరిపారు. మండల నలుమూలలనుంచి ఆర్యవైశ్యులు వాసవి జయంతి వేడుకలకు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## అచ్చమ్మకు కంచర్లచే ఘన నివాళులు

కుప్పం, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:



చిత్తూరు విజయం విద్యాసంస్థల అధినేత తేజోమూర్తి తల్లి మందలపు అచ్చమ్మ ఇటీవల మృతి చెందారు. ఆదివారం పూతలపట్టులో జరిగిన శుభస్వీకరణ కార్యక్రమంకు ప్రభుత్వవిప్, కడ పిఎసి ఛైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ హాజరై అచ్చమ్మ చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పికె ఎం ఉడా ఛైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు పాల్గొన్నారు.

## నేడు నింద్రలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

చిత్తూరుహెల్త్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:

ప్రజా సమస్యలను పరిష్కరించడానికి సోమవారం జిల్లా స్థాయి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నింద్ర ఎంపిడిఓ కార్యాలయంలో ఉదయం 9.30 గంటల నుండి నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ సుమిత్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా స్థాయి అధికారులతో పాటు నియోజకవర్గ, మండల స్థాయి అధికారులు హాజరు కావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమానికి ప్రజలు హాజరై తమ సమస్యలను అధికారులకు విన్నవించుకుంటే వాటిని అక్కడికక్కడే పరిశీలించి పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటారని కలెక్టర్ తెలిపారు.

## ఘనంగా కన్యకా పరమేశ్వరి జయంతి

రామకుప్పం, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:



మండలంలోని ఆనిగానూరు, రామ కుప్పంలో నెలకొని ఉన్న కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి ని నిర్వాహ కులు ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం అమ్మవారికి పంచామృ తాభిషేకం, వివిధ పుష్పాలతో అలంకరించి భక్తులకు దర్శన ఏర్పాటు చేశారు. వేద పండితులు వినాయక పూజ, హోమం, పూజలు వైభవంగా నిర్వహించారు. సాయంత్రం అమ్మవారి ఉత్సవమూర్తిని ఉత్సవం పై అధిరోహించి గ్రామ విధుల్లో విహరింపజేశారు. భక్తాదులు కొబ్బరికాయలు కొట్టి కర్పూర హారతి ఇచ్చారు. .ఆలయ నిర్వాహకులు అన్నదాన వసతి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతుల అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

రామకుప్పం, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:



రైతుల అభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సాధ్యమవుతుందని టిడిపి మాజీ మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి, కార్యదర్శి కామరాజు నాయక్ పేర్కొన్నారు. ఆదివారం పశు వైద్యశాలలో రైతులకు చాప్ కట్టర్ యంత్రా లను అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం 40 వేల విలువ చేసే చాప్ కట్టర్ ను సబ్సిడీ ద్వారా 20 వేలకే అందించిందన్నారు. రైతులకు మరెన్నో పథకాలను అందించి ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రెస్కో వైస్ ఛైర్మన్ విశ్వనాథ్ , సింగల్ విండో ఛైర్మన్ మహమ్మద్ రఫీ, క్లస్టర్ ఇంచార్జ్ రవి రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ మునీంద్ర నాయక్, నేతలు అవినాష్, బాలరాజు, సుబ్రి ,ఆదిల్ , వెటర్నరీ బాబు, పశు వైద్యశాల ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక : కడ పి.డి.

కుప్పం, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:



కుప్పం నియోజకవర్గ స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంను సోమవారం కుప్పం మండల కార్యాలయంలో నిర్వహించనున్నట్లు కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ తెలిపారు. ఉదయం 10.30గంటలనుంచి మధ్యాహ్నం 1గంట దాకా ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. వివిధ సమస్యలపై ప్రజలనుంచి నేరుగా వినతులు స్వీకరిస్తామన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## తెదేపాలో చేరిన విశ్రాంత హెచ్‌ఎం శ్రీదేవి

కుప్పం, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:




నలభై ఏళ్లపాటు కుప్పం ప్రాంతంలో ఉపాధ్యాయురాలుగా పనిచేసిన విశ్రాంత హెచ్‌ఎం శ్రీదేవి ఆదివారం తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈకార్యక్రమం స్థానిక తెదేపా కార్యాలయంలో జరిగింది. ప్రభుత్వవిప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం ఆమెకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా శ్రీదేవి మాట్లాడుతూ సిఎం చంద్రబాబునాయుడు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు తనకు నచ్చడంతో తెదేపాలో చేరుతున్నట్లు తెలిపారు. పార్టీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో పికెఎం ఉడా ఛైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు, రెస్కోఛైర్మన్ ప్రతాప్,మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాజ్, కౌన్సిలర్లు సోమశేఖర్,ఎంఆర్ సురేష్, జాకీర్, మాజీ ఎంపిపి డాక్టర్ వెంకటేష్, మాజీ ఎఎంసి ఛైర్మన్ సత్యేంద్రశేఖర్,కో క్లస్టర్ శ్యాంసుందర్, నేతలు హర్షధర్మతేజ, నాగ విశే ్వశ్వర్, సతీష్ పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు పలమనేరు, కుప్పం,

## డాక్టర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

బైరెడ్డిపల్లి ఏప్రిల్ 26 ప్రభాతవార్త:



మండలంలోని నెల్లిపట్ల పంచాయతీ ఓటేరిపాలెంలో డాక్టర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమానికి బి ఎస్‌పి రాష్ట్ర నాయకులు గౌతమ్ కుమార్,గుర్రప్ప,జానకి ప్రసాద్, శివప్రసాద్ జిల్లా నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగినది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో నాయకులు ప్రసంగిస్తూ బడుగు ,బలహీన వర్గాల అభివృద్ధి కొరకు అంబేద్కర్ చేసిన సేవలను కొని యాడారు. మండలంలో బహుజన సమాజ్ పార్టీ రాజకీయ రంగ ప్రవేశం చేయునున్నట్లు తెలియజేశారు.

## పంటలపై ఏనుగుల దాడి...భయాందోళనలో రైతులు

రామకుప్పం, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:



మండలంలోని రామాపురం తండాలో ఏనుగులు పంటలపై దాడి చేశాయి. శనివారం రాత్రి ఏనుగులు గ్రామ సమీపంలో ఉన్న కుమార్ నాయక్, మురుగన్ నాయక్ లకు చెందిన టమోటా, వరి పంటలను ధ్వంసం చేశాయి. చీకటి పడితే రైతుల పండిస్తున్న పంటలపై ఏనుగులగుంపు ఘీంకారాలతో హడలెత్తిస్తున్నాయి. ఎండల్లో ఏనుగులకు ఆహారం, నీరు లేకపోవడంతో అడవి నుంచి పంటలపై చొరబడి కడుపునిండా ఆరగించి మళ్లీ అడవి ప్రాంతంలోకి వెళ్తున్నాయి. అటవీ అధికారులు టపాకాయలు పేల్చి అటవీ ప్రాంతంలోకి మళ్లించేందుకు విశ్వ ప్రయత్నం చేసిన ఏనుగులకు చీమకుట్టినైన కదిలికలు లేకపోయింది. ప్రస్తుత అరకొరా నీటితో పంటలు సాగు చేస్తుంటే ఏనుగులు దాడితో అపార నష్టం కలుగుతుందని రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం చొరవ తీసుకొని ఏనుగుల కట్టడికి శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

## నేడు పోలీసు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**- ఎస్పీ తుషార్ డూడి**

చిత్తూరుహెల్త్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:

ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ప్రతి సోమవారం చిత్తూరు పాత జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ తుషార్ డూడి ఆధ్వర్యంలో నిర్వహించే పోలీసు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ఈ సోమవారం పలమనేరు డిఎస్పీ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ఎస్పీ తుషార్ డూడి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జరుగనుందని, సమస్యలు వున్న ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరై సమస్యలను పోలీసు అధికారుల దృష్టికి తీసుకువస్తే వాటిని పరిశీలించి అక్కడికక్కడే పరిష్కరించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

## గంజాయి సాగు, అక్రమ రవాణాపై కఠిన చర్యలు

చిత్తూరు, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:

జిల్లాలో గంజాయి సాగు, అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగంపై పోలీసు శాఖ కఠిన చర్యలు తీసుకుంటోందని స్పెషల్ బ్రాంచ్ ఇన్స్‌పెక్టర్ ఎం.సూర్యనారాయణ ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఎన్‌డిపిఎస్ చట్టం కింద జరిగే అన్ని అక్రమ కార్యకలాపాలపై ప్రత్యేక బృందాలతో నిరంతర నిఘా, దాడులు, నిరోధక చర్యలు చేపడుతున్నామన్నారు. గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించి ప్రజలకు ఎలాంటి సమాచారం తెలిసినా సత్వరం 9490617896 నెంబర్‌కు కాల్ లేదా వాట్సాప్ చేసి సమాచారం అందించాలన్నారు. జిల్లాలో గంజాయి, మాదకద్రవ్యాలను కట్టడి చేయడంలో ప్రజలు భాగస్వాములు కావాలని, పోలీసులకు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. గంజాయి రహిత సమాజ ఆవిష్కరణ కోసం అందరు కలసికట్టుగా పని చేయాలన్నారు.

## గణనాధుడిని దర్శించుకున్న కేంద్ర మంత్రి

కాణిపాకం, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:



కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి, తమిళనాడు రాష్ట్ర బిజెపి మాజీ అధ్యక్షులు ఎల్.మురుగన్ ఆదివారం కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన ఆయనకు ముందుగా ఆలయం వెలుపల జిల్లా బిజెపి అధ్యక్షులు జగదీశ్వర్‌నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం రాజగోపురం వద్ద ఆలయ ఇఓ పెంచల కిషోర్, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆయన స్వామి వారి సేవలో పాల్గొన్నారు. అలాగే శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహాలయం లో కూడా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు వేద మండపంలో ఆశీర్వచనం చేసి స్వామి వారి శేషవస్త్రాలు, ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఇఓ రవీంద్రబాబు, సూపరిటెండెంట్ వాసు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ బాలజీనాయుడు, జిల్లా బిజెపి అధ్యక్షులు జగదీశ్వర్‌నాయుడు, ఉపాధ్యక్షులు చంద్రమోహన్, నాయకులు కుమార్, రమాదేవిలతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా దుర్యోధన వధ

యాదమరి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:



యాదమరి మండలం దసరాపల్లి గ్రామంలో జరుగుతున్న మహాబారత ఉత్సవాల్లో భాగంగా ఆదివారం దుర్యోధుని వధ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో దుర్యోధనుడిగా తవణంపల్లికి చెందిన మణి, భీముడిగా సేటు వేషాలు వేసి అందరిని ఆకట్టుకున్నారు. మట్టితో దుర్యోధనుడు ప్రతిమను ప్రతిష్టించి పద్యాలు పాడుకుంటూ బీముడు ఒక్కసారిగా దుర్యోధనుడికి మోకాలిపై గదతో కొట్టడంతో దుర్యోధనుడు మృతి చెందాడు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు హేమగిరి, పరందామగౌడ్, కోదండనాయుడు, వీరరాఘవులునాయుడు, ఓబుల్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## పెట్రోల్, డీజిల్ కొరకు వేచి ఉన్న వాహనదారులు

రైల్వేకోడూరు రూరల్, ఏప్రిల్ 26ప్రభాతవార్త :



రైల్వేకోడూరు పట్టణంలో ఆదివారం తెల్లవారుజామున నుండి పలు పెట్రోల్ బంకులలో డీజిల్ పెట్రోల్ కొరతతో వాహనదారులు పలురకాల ఇక్కట్లకు గురయ్యారు. ముఖ్యంగా పట్టణంలో ఉన్న దాదాపు 5 పెట్రోల్ బంకులలో పెట్రోలు, డీజిల్ వాహనదారులకు ఇవ్వకుండా పలు రకాల కుంటి సాకులు చెబుతూ వాహనదారులను ఇక్కట్లకు గురి చేస్తున్నారని వాహనదారులు బహిరంగంగా విమర్శిస్తున్నారు. అయితే ఇటీవల కాలంలో విదేశాలలో జరిగిన యుద్ధం కారణంగా అక్కడనుండి ఇంధనం రావడం లేదని పలు రకాల మాటలు చెబుతూ కొంత అధిక రేట్లకు అమ్మాలనే దురుద్దేశంతో కూడా పలు రకాల పెట్రోల్ బంకులో పనిచేస్తున్న సిబ్బంది వాహనదారులతో వాగ్వాదానికి దిగిన సందర్భాలు కూడా మెండుగా ఉన్నాయి. దీనిపై పలు రకాల వాట్సాప్‌లలో వాహనదారులు పలు రకాల ప్రచార సాధనాల ద్వారా సమాచారాన్ని అందజేశారు. ఇప్పటికైనా సంబంధిత పెట్రోల్ బంక్ యజమానులు వాహనదారులను ఇబ్బందులకు గురి చేయొద్దని కోరుతున్నారు.

## మానవతా స్వచ్ఛంద సేవ సంస్థ సర్వసభ్య సమావేశం

రైల్వేకోడూరు రూరల్, ఏప్రిల్ 26ప్రభాతవార్త :



రైల్వే కోడూరు పట్టణంలోని ఎంపీడీవో కాంప్లెక్స్ సమీపంలో ఏపీ పెన్షనర్స్ అసోసియేషన్ బిల్డింగ్ లో మానవత స్వచ్ఛంద సేవ సంస్థ ఏప్రిల్ నెల మశాంతరపు సర్వసభ్య సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గత సంవత్సర రాబడి, ఖర్చు వార్షిక నివేదిక గౌరవ సెక్రెటరీ ఆర్ చంగల్రెడ్డి చదివి వినిపించారు ఈ కార్యక్రమంలో మానవత చైర్మన్ కె.ప్రసాద్ వర్మ, కో-చైర్మన్ టి.వెంకటరమణ యాదవ్, ప్రెసిడెంట్ చంద్రమోహన్ రాజు, డైరెక్టర్స్ శ్రీనివాసులు, నాగరాజు, సుభాష్, చంద్రశేఖర్, సంగరాజు రవికుమార్ రాజు, శివరాజు, మెకానిక్ రవి తదితరులు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేసినట్లు వారు తెలిపారు.

## వీరబ్రహ్మేంద్రస్వామి 333వ ఆరాధన మహోత్సవము

రైల్వేకోడూరు రూరల్, ఏప్రిల్ 26ప్రభాతవార్త :



శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి 333 వ ఆరాధన మహోత్సవ కార్యక్రమాన్ని రైల్వేకోడూరు పట్టణంలోని ధర్మపురం నందు ఉన్న బ్రహ్మంగారి గుడి నందు చైర్మన్ నీలాపూజ రత్నాచారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి రైల్వేకోడూరు టిడిపి యువ నాయకులు కళాశ్రీ పంతగాని నరసింహ ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మహా కాలజ్ఞాని అని, తాత్విక వేతని, త్రికాల జ్ఞానములను రచించి బోధించిన మహనీయ మూర్తి బ్రహ్మంగారిని వారు కొనియాడారు. ప్రజలకు బోధించి ధ్యాన యోగముల సాధన తో నేటి సమాజమునకు అందించిన యోగవతార మూర్తి అని ఆయన అన్నారు. రైల్వేకోడూరు పట్టణంలో అత్యంత వైభవ వేదంగా 333వ ఆరాధన మహోత్సవాన్ని వైభవంగా నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు మెదురు సుబ్రహ్మణ్యం ఆచార్యులు, మెదురు నరేష్ ఆచార్యులు, ఎన్టీఆర్, వంశీ, రవి ఆచారి, భాస్కరాచారి తదితరులు తోపాటు భక్తులు విరివిగా పాల్గొన్నారు.

## మండలంలోని పెట్రోల్ దుకాణాలు పరిశీలన




తొట్టంబేడు, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :

పెట్రోల్, డీజిల్ కొరత ఉందని తహశీల్దార్ భారతి దృష్టికి రావడంతో ఆదివారం మండల పరిధిలో ఉన్న పెట్రోల్ బంకులను పరిశీలించారు. ఇంధన సరఫరాలో తాత్కాలిక అంతరాయాల వల్లనే కొన్ని బంకులు డీజిల్ రాలేదని, స్టాక్ ఉందని ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. డీలర్లు కొనుగోల విషయంలో ఇంధన సరఫరాలో లోపం వల్లే కొన్నిచోట్ల బంకుల సకాలంలో డీజిల్ రాలేదని అన్నారు. పెట్రోల్ డీజిల్ పైన వస్తున్న అసత్య ప్రచారాలు నమ్మవద్దని.. ఈ విషయంలో ప్రజలు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. మండలంలో ఉన్న ఎంజీఎం, కన్నలి పెట్రోల్ బంక్ , కొత్త కండ్రిగబంక్, రిలయన్స్ అండ్ జియో, పెట్రోల్ బంకుల వద్ద తనిఖీలు చేపట్టాలని.. రేపటి నుంచి శ్రీకాళహస్తి మరియు తొట్టంబేడులో ప్రజలకు డీజిల్ పెట్రోలు అందుబాటులో వస్తుందని వాహనదారులు, రైతులు ఆందోళనచందవలసిన అవసరం లేదని తెలియజేశారు.

## పిజిఆర్ఎస్‌ను....సద్వినియోగం చేసుకోండి

తిరుపతి,ఏప్రిల్ 26ప్రభాతవార్త:



సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ శారదా దేవి ఆదివారం తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో నేటి ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం, 10.30 నుండి 11.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఫోన్ ద్వారా ఫిర్యాదులు చేసేవారు 08772227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు ఇంచార్జి కమిషనర్ శారదా దేవి తెలియజేశారు. అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపరచాలని కమిషనర్ తెలిపారు

## వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఎన్నిక

వరదయ్యపాలెం, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:





వరదయ్యపాలెం మండలం ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీని ఆదివారం నాడు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి జనార్ధన్ తెలిపారు. వరదయ్యపాలెం మండల అధ్యక్షులుగా జెకె రమణయ్య, కార్యదర్శిగా దూడల సుబ్బయ్య మండల కమిటీ సభ్యులుగా, పి రామయ్య, మునస్వామి, వెంకటయ్య, కోదండయ్య చంద్రయ్య మంజుల ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జనార్ధన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే నెల రెండవ తేదీన సత్యవేడు లో జరిగే ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం తిరుపతి జిల్లా పదవ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని సమగ్రంగా అమలు కొరకు సంఘం ఆధ్వర్యంలో భవిష్యత్తులో పోరాటాలు చేయాలని అర్హులైన పేదలందరికీ మూడు సెంట్లు ఇంటి స్థలాలు ప్రతి కుటుంబానికి రెండు ఎకరాలు సాగు భూమి పంపిణీ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు మండలంలో అనర్హుల వద్ద ఉన్న డీకేటీ భూములను రద్దుచేసి పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.

## మాజీ సీఎం భాస్కర్‌రావుకు ఎమ్మెల్యే నివాళి

తిరుపతి విద్య, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:



మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కర్ రావుకు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఘనంగా నివాళులు అర్పించారు. ఆదివారం ఉదయం హైదరాబాద్‌లోని భాస్కర్ రావు నివాసానికి వెళ్లిన ఆయన, చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆరణి జగన్ కూడా పాల్గొన్నారు. తదుపరి, జనసేన పీఏసీ చైర్మన్, రాష్ట్ర పౌర సరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌ను కలిసి ఆయనకు సంతాపం తెలిపారు. భాస్కర్ రావు కుటుంబ సభ్యులకు ఈ విషాద సమయంలో ధైర్యం, మనోధైర్యం కలగాలని ఆకాంక్షి ంచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ, నాదెండ్ల భాస్కర్ రావు న్యాయవాదిగా, రాజకీయ నాయకుడిగా రాష్ట్రానికి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ప్రజాసేవలో ఆయన చూపిన నిబద్ధత, నిష్ఠ యువతకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.

## ఇష్టపడి చదవాలి : చెవిరెడ్డి

శ్రీకాళహస్తి,ఏప్రిల్ 25 ప్రభాతవార్త:

విద్యార్థులు జీవితానికి సంబంధించిన విద్యను ఇష్టపడి చదవాలని కానీ కష్టపడి చదవటం వృధాఅని




చెవిరెడ్డి మధు సూధనరెడ్డి అన్నారు. ఆదివారం ఆక్స్‌ఫర్డ్ పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు,వారి తల్లిదండ్రులనుద్దేశించి కరస్పాండెంట్ మధుసూధనరెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాలలో కేవలం అక్షరాలు నేర్చుకునే చదువు చదివించటం లేదని మార్కుల ప్రాతిపదికపై విద్యను బోధించటం లేదన్నారు. విశ్లేషణాత్మక ధోరణిలో పసి తనం నుంచి విద్యను అందిస్తున్నామన్నారు. ఈ నేపథ్యంలో విద్యలో విద్యార్థుల సామర్థ్యాన్ని నిర్ధారిస్తూ ర్యాంకులు అందించామని వివరించారు. విద్యార్తులకు చదువుపై శ్రద్ధను తల్లిదండ్రులు కల్పించాలన్నారు. ఇష్టపడి చదివే వాతావరణం కల్పించాలన్నారు. ఈ ఏడాది కొత్తగా పాఠశాలలో ఏడాది పొడవునా చదువులో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు మెడల్స్ అందించామన్నారు. అలాగే వేదికమల మీద సత్కరించామని వివరించారు. నేడు విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయన్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రాథమిక పాఠశాల ఇన్‌చార్జి శ్రీలత, లీలావతి, సత్యవతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేదిక మీద ఆర్ఫాఫిర్‌దౌస్ ను వారి తల్లిదండ్రులను మధుసూధనరెడ్డి సత్కరించారు.

# తిరుపతి డివిజన్

## వేదనారాయణస్వామి బ్రహ్మోత్సవాల బుక్‌లెట్ ఆవిష్కరణ

తిరుపతి,ఏప్రిల్ 26ప్రభాతవార్త:



నాగలాపురంలోని వేదనారాయణస్వామి ఆలయంలో మే 1 నుండి 9వ తేదీ వరకు నిర్వహించనున్న వార్షిక బ్రహ్మోత్సవాల పోస్టర్లు, బుక్‌లెట్‌ను టిటిడి ఈఓ ఎం. రవిచంద్ర ఆదివారం ఆవిష్కరించారు. బ్రహ్మోత్సవాలకు టీటీడీలోని అన్ని విభాగాలు సమన్వయంగా ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో బ్రహ్మోత్సవాల్లో పాల్గొని స్వామివారి కటాక్షానికి పాత్రులు కావాలని ఈఓ కోరారు. మే 1న ఉదయం ధ్వజారోహణం, పెద్దశేష వాహనం,మే 2న చిన్నశేష వాహనం, హంస వాహనం,మే 3న సింహ వాహనం, ముత్యపు పందిరి వాహనం, 4న కల్పవృక్ష వాహనం, సర్వభూపాల వాహనం,5నమోహినీ అవతారం, గరుడ వాహనం,6న హనుమంత వాహనం, గజ వాహనం, 7వతేదీ సూర్యప్రభ వాహనం, చంద్రప్రభ వాహనం,8న రథోత్సవం, ఆర్జిత కల్యాణోత్సవం, అశ్వవాహనం మే నెల 9న చక్రస్నానం, ధ్వజావరోహణంజరుగుతాయి. ప్రతిరోజు వాహన సేవలు ఉదయం 8 నుండి 9.30 గంటల వరకు, రాత్రి 7.30 నుండి 9 గంటల వరకు నిర్వహిస్తారు.మే 8వ తేదీ సాయంత్రం 4.30 నుండి 6.30 గంటల వరకు స్వామివారి ఆర్జిత కల్యాణోత్సవం వైభవంగా జరుగనుంది. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈఓ నాగరత్న, అధికారులు పాల్గొన్నారు.

## బిజెపి తెలంగాణ అధ్యక్షుడు

### రామచంద్రరావుకు ఆత్మీయ స్వాగతం

తిరుపతి,ఏప్రిల్ 26ప్రభాతవార్త:



తిరుమల శ్రీవారి దర్శనార్థం ఆదివారం సాయంత్రం తిరుపతికి విచ్చేసిన బిజెపి తెలంగాణ అధ్యక్షుడు రామచంద్రరావుకు స్థానిక బిజెపి నాయకులు సామంచి శ్రీనివాస్, గుండాల గోపీనాథరెడ్డి, అజయ్‌కుమార్,చంద్రబాబు, నాగోతు రమేష్ నాయుడు, జల్లి మధుసూదన్ , డాక్టర్ శ్రీహరిరావు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. అనంతరం శ్రీవారి చిత్రపటం బహుకరించారు. పార్టీ ప్రస్తుత పరిస్థితులు, భవిష్యత్ వ్యూహాలు, సంస్థాగత బలోపేతం వంటి కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. పార్టీని మరింత ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కూడా నాయకులకు మార్గనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్ , రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యుడు గుండాల గోపీనాథ్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు , అధికార ప్రతినిధి జల్లి మధుసూదన్ , రాష్ట్ర మెడికల్ అసోసయేషన్ చైర్మన్ డాక్టర్ శ్రీహరిరావు, డాక్టర్ యుగంధర్, తొండమునాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, సుబ్రహ్మణ్యం ఆచారి, కవిత,డాక్టర్ జనార్దన్ పాల్గొన్నారు.

## ప్రతి పౌరుడు బాధ్యతగా...స్వీయగణన రిజిష్టర్ చేసుకోవాలి

తిరుపతి,ఏప్రిల్ 26ప్రభాతవార్త:



స్వీయ గణనను ప్రతి పౌరుడు బాధ్యతగా భావించి రిజిస్టర్ చేసుకోవాలని తిరుపతి డిఆర్ఓ జి.నరసింహులు పేర్కొన్నారు.భారత జనగణన -2027లో భాగంగా రెండు దశల్లో జనగణన ప్రక్రియ జరుగుతుందన్నారు. మే 1వ తేదీ నుండి 30వరకు ఎన్యుమరేటర్ ద్వారా ఇంటింటికి వెళ్లి ఇళ్ల గణన చేపట్టడం జరుగుతుందని, 2027 ఫిబ్రవరిలో జనాభా గణన జరుగుతుందన్నారు. ఇళ్ల గణనలో భాగంగా, దేశంలో మొట్ట మొదటిసారిగా "స్వీయ గణన" (సెల్ఫ్ ఎన్యుమరేషన్) అవకాశం ఇవ్వడం జరిగిందన్నారు. స్వీయ గణన పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఆదివారం ఉదయం తిరుపతి వైద్యకళాశాల వివేకానంద కూడలి నుండి ఎస్ వి యూనివర్సిటీ వరకు 5కే రన్ నిర్వహించారు. టిటిడి బోర్డు సభ్యురాలు పనబాక లక్ష్మీ మ్మ,అధికారుల, విద్యార్థులు పాల్గొన్నారు.ఈ 5కే రన్ లో మొదటి బహుమతి గెలుచుకున్న డి.సికిందర్ కు 5వేలు, రెండవ బహుమతి గెలుచుకున్న భగవత్ కు 3 వేలు, మూడవ బహుమతి గెలుచుకున్న డి.సింధూర్ కు 2 వేలు నగదు బహుమతిని ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందించారు.

## ప్రధాని మోదీ...మన్ కీ బాత్ స్ఫూర్తిదాయకం



తిరుపతి,ఏప్రిల్ 26ప్రభాతవార్త:

ప్రధాని నరేంద్ర మోదీ ప్రతినెలా నిర్వహిస్తున్న మన్ కీ బాత్ కార్యక్రమం ప్రపంచదేశాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాదని బీజేపీ సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యం యాదవ్ ,గుండాల గోపినాథ్ రెడ్డి లు అన్నారు. ఆదివారం జరిగిన మన్ కీ బాత్ కార్యక్రమాన్ని స్థానిక కర్ణాల వీధి సుబ్రహ్మణ్యం యాదవ్ నివాసంలో బిజెపి నాయకులు స్థానికులు కలిసి వీక్షి ంచారు. ప్రధానమంత్రి మనస్సులోని భావాలను తెలియజేస్తూ దేశంలోని అన్ని ప్రాంతల ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడే మన్‌కి బాత్ కార్యక్రమాని దేశవ్యాప్తంగా మంచి ఆదరణ లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సుబ్రహ్మణ్యం యాదవ్ , గుండాల గోపీనాథ్, తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, లోక ప్రభాకర్ నాయుడు స్థానికులు కే ఎన్ రాజా చంగల్రాయ ఆచారి, తదితరులు పాల్గొన్నారు.

## సూళ్లూరుపేటలో సెన్సస్ రన్-2027 5కె రన్




సూళ్లూరుపేట, ఏప్రిల్ 26 ప్రభాతవార్త : మున్సిపాలిటీలో జనగణన-2027లో భాగంగా స్వీయ గణన పై అవగాహన కార్యక్రమంలో భాగంగా 5కె రన్ ప్రత్యేక అధికారి దేవేంద్ర రెడ్డి అధ్యక్షతన, మున్సిపల్ కమిషనర్ కె. చిన్నయ్య ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించి విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంను ఉద్దేశించి సూళ్లూరుపేట ప్రత్యేక అధికారి, మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ సూళ్లూరుపేట పట్టణంలోని ప్రజలు అందరూ స్వీయ గణన సహకరించి పూర్తి వివరాలు పొందుపరిచి స్వీయ గణన పూర్తి చేయవలసి నందిగా తెలిపారు. అనంతరం 5కె రన్‌లో పాల్గొన పురుషులు మొదటి ముగ్గురి విజేతలు బి.చంద్రరెడ్డి, యం.అభిలాష్ సిహెచ్.రవి స్త్రీలు మొదటి ముగ్గురి విజేతలు టి.తన్మయి, టి.జీవిక, పి.స్వాతి జ్ఞాపికలు, సర్టిఫికెట్లు ఇచ్చి అభినందించారు. 5కె రన్ ప్రోత్సాహం కోసం స్వచ్ఛందంగా సీనియర్ సిటిజన్లు పాల్గొనిన వారిని గుర్తించి వాళ్ళకి, 5కె రన్ లో మొదటి 10మందికి సర్టిఫికెట్లు ఇచ్చి అభినందించారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట తహసీల్దార్ శైల కుమారి, ఎస్సై అజయ్ కుమార్, ఏఎంసి చైర్మన్ ఆకుతోట రమేష్, కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## పిల్లింగ్ స్టేషన్లు తనిఖీ చేసిన ఎమ్మార్వో



పెళ్లకూరు,ఏప్రిల్ 26 ప్రభాతవార్త : రాష్ట్రంలో ప్రస్తుతం ఏర్పడిన పెట్రోల్, డీజిల్ కొరత విషయంలో వాహన దారులు, ప్రజలు,రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ కొరత నివారణ చర్యలను చేపట్టింది. ఇందులో భాగంగా రాష్ట్రంలో ఉన్న అన్ని పెట్రోల్ బంకుల యాజమాన్యాలతో సంప్రదింపులు జరుపి సమస్యను పరిష్కరించాలని అధికారులు ఆదేశించింది. ఎక్కడైతే పెట్రోల్, డీజిల్ కొరత ఎక్కువగా ఉందో వాటిని గుర్తించి అలాంటి బంకులను తనిఖీ చేయడం కారణాలను తెలుసుకొని పరిష్కరించాలని ప్రభుత్వం ఆదేశించింది. అదే విధంగా పెట్రోల్ డీజిల్ కొరతను అదునుగా చేసుకుని కృత్రిమ కొరతను సృష్టించినట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. ఇందులో భాగంగా ఆదివారం నాడు పెళ్లకూరు మండల తహసిల్దార్ సిహెచ్. హరికృష్ణ మండలంలో ఉన్న పెళ్లకూరు, పెన్నేపల్లి గ్రామాల వద్ద ఉన్న బంకులను తనిఖీ చేశారు.

## జిల్లా టిడిపి కార్యవర్గ సభ్యులుగా జడపల్లి



బాలాయపల్లి, ఏప్రిల్ 26 ప్రభాత వార్త: జిల్లా తెలుగుదేశం పార్టీ కార్య వర్గ సభ్యులుగా జడపల్లి కోటేశ్వ రరావు బాధ్యతలు స్వీకరించారు. జిల్లా టిడిపి అధ్యక్షులు పనబాక లక్ష్మి ఆధ్వర్యంలో కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేసింది. పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని జడపల్లి కోటేశ్వరరావు తెలిపారు. సర్వేపల్లి, సూళ్లూరుపేట శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, నెలవల విజయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామిఆరాధన ఉత్సవాలు



సూళ్లూరుపేట, ఏప్రిల్ 26 ప్రభాతవార్త : సూళ్లూరుపేటలో విజయం రోడ్‌లో వెలసి ఉన్న శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మఠంలో ఆరాధన ఉత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ప్రత్యేకంగా పూజలు, హోమాలు నిర్వహించారు.స్వామివారి 333 ఆరాధన ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు చిట్టేటి పెరుమాళ్ళు తెలిపారు. మహాదేవయ్య నగర్‌లో 30 సంవత్సరాల క్రితం తర్వాత తండ్రి చిట్టేటి పండయ్య ఈ మఠాన్ని స్థాపించిపించారనిచెప్పారు. ప్రస్తుతం తమ కుటుంబం ఆధ్వర్యంలో 13వ ఆరాధన నిర్వహిస్తున్నామని ఈ ఉత్సవాలు 28వ తేదీ వరకు జరుగుతాయని తెలిపారు. ఈ మూడు రోజుల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు తో పాటు సాయంత్రం వేళలో సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఏం చైర్మన్ ఆకుతోట రమేష్‌ను ఘనంగా ఆలయ మర్యాదలతో సన్మానించారు.

## సూళ్లూరుపేటలో డీజిల్ కష్టాలు



సూళ్లూరుపేట, ఏప్రిల్ 26 ప్రభాతవార్త : అందరూ ఊహించి నట్టుగానే డీజిల్ కష్టాలు మొదల య్యాయి. గత కొన్ని రోజులుగా జరుగుతున్న ప్రచారం ప్రస్తుతం నిజమైంది. సుళ్లూరుపేటలోని పెట్రోల్ బంకుల్లో డీజిల్ కోసం వాహనాలు బారులు తీరి నిలబడి ఉన్నాయి. నిన్నటి వరకు బాగా లభించిన డీజిల్ ఆదివారం నుంచి ఉన్న పెట్రోల్ బంకుల్లో స్టాక్ లేకపోవడంతో ఒకే ఒకతాజ్ పెట్రోల్ బంకు లో మాత్రం డీజిల్ ఉండటంతో వినియో గదారులు, ఆటోలు, కార్లు పెద్ద ఎత్తున్న బంక్ వద్ద కు చేరుకున్నాయి. దీంతో వహనాలు బారులు తీరాయి. దీనికితోడు మరో రెండు రోజుల్లో పెట్రోల్ కూడా దొరకదాని ప్రచారం కావడంతో ద్విచకు వహనదారులు పెట్రోల్ బంక్‌ల వద్దకు పరుగులు తీశారు. ముఖ్యంగా డీజిల్ పై ఆధారపడే రైతులు ట్రాక్టర్లకు, తాము ఉపయోగించే డీజిల్ ఇంజన్లకు డీజల్ కొరత ఏర్పడిందిని తెలుసుకొని ఆందోళన చెందుతున్నారు.

## జగజీవన్ రామ్ విగ్రహ ప్రతిష్టకు శంకుస్థాప



నాయుడుపేట, ఏప్రిల్ 26 ప్రభాతవార్త : నాయుడుపేట ఆర్టీసీ బస్టాండ్ కూడలిలో డాక్టర్ బాబు జగజీవన్ రామ్ విగ్రహ ప్రతిష్టకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం ముఖ్య అతిథులుగా విచ్చేసి డాక్టర్ బాబు జగజీవన్ రామ్ విగ్రహ ప్రతిష్టకు ఇక్కడ వారంతా ఎంతో కృషి చేశారని త్వరలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం కూడా ఉంటుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి గోవిందు వాసు మాదిగ, మాట్లాడారు జగజ్జీవన్ రావు జయంతి అయిన ఏప్రిల్ 5వ తారీఖున సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయ్ శ్రీ భూమి పూజ చేసి మాకు విగ్రహ ప్రతిష్ట కోసం కృషి చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు వారు తెలియజేశారు. తెలుగుదేశం నాయుడుపేట పట్టణ అధ్యక్షులు 786 రఫీ జగజ్జీవన్ రావు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి అండగా ఉంటూ మాకు ప్రోత్సాహాన్ని ఇస్తున్నందుకు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ ఉద్యోగుల సమాఖ్య తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి కొండాపురం శ్రీనివాసులు మాదిగ, జడ చలపతి మాదిగ, మాసవరం రాధాకృష్ణ మాదిగ, వీర రాఘవులు మాదిగ, శ్రీనివాసులు మాదిగ, దొరబాబు మాదిగ, సుధాకర మాదిగ, ఎమ్మార్పీఎస్ సూళ్లూరుపేట ఇంచార్జ్ కుక్కమల్లి రవి మాదిగ, గోవిందు శ్రీనివాసులు మాదిగ, గూటూరు హజరత్ మాదిగ, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య జనని సొసైటీ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ



నాయుడుపేట, ఏప్రిల్ 26 ప్రభాతవార్త: పట్టణంలో ఆదివారం శ్రీ వాసవి ఆర్యవైశ్య జననీ సొసైటీ వ్యవస్థాపకులు గూడూరు కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గూడూరు కిషోర్ కుమార్ మాట్లాడుతూ భక్తి సేవా భావంతో నిర్వహించిన మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. వేసవి వేడి నుండి ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు ఆర్యవైశ్యుల సమిష్ట సహకారం అభినందనీయం అన్నారు. శ్రీ వాసవి ఆర్యవైశ్య జనని సొసైటీ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు అందరూ సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## సూళ్ళూరుపేట డివిజన్

### అపోహలు నమ్మవద్దు!



సూళ్లూరుపేట,ఏప్రిల్ 26 ప్రభాతవార్త : సుళ్లూరుపేట డివిజన్ పరిధి లోని పెట్రోల్ బంకుల్లో డీజిల్, పెట్రోల్ బంకుల్లో ప్రజల అవసరానికి సరిపడా ఉన్నాయని, ఈ విషయంలో ఎటువంటి అపోహలను నమ్మవద్దని సులూరుపేట ఆర్డీవో బి.దేవేందర్ రెడ్డి తెలిపారు. ఆదివారం డివిజన్ పరిధిలోని 11 పెట్రోల్ బంకులను సంబంధిత తాసిల్దారులు తనిఖీ చేసి ఏ మేరకు పెట్రోల్ ,డీజిల్ నిల్వలు ఉన్నాయా సమాచారం తెలుసుకున్నారు. అలాగే పెట్రోల్ బంకుల్లో క్యాన్లు డ్రమ్ములలో పెట్రోల్ డీజిల్ పట్టుకోడానికి నిషేధిస్తున్నట్లు ఆయన తెలిపారు. బంకులవారు ఇది గమనించి ప్రజల అవసరాలు తగ్గట్టుగా పెట్రోల్‌ను డీజిల్ను అందజేయాలని ఆయన కోరారు.

### పార్టీ బలోపేతానికి శయ శక్తుల కృషి చేస్తాం

**- ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ**



సూళ్లూరుపేట, ఏప్రిల్ 26 ప్రభాతవార్త : తిరుపతి పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో పార్టీ బలోపేతానికి తన వంతు శయ శక్తుల కృషి చేస్తానని స్థానిక ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ తెలిపారు. ఆదివారం తిరుపతిలో రామ తులసి కళ్యాణ మండపంలో నిర్వహించిన తిరుపతి పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తిరుపతి పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు పనబాక లక్ష్మి, ప్రధాన కార్యదర్శి డాలర్ దివాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. సులూరుపేట నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో మరోసారి సత్తా చూపేందుకు అందరి సహకారాన్ని అందరి సహకారాన్ని తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి ఆమె శుభాకాంక్షలు తెలిపారు.

### జనగణనపై 5కే రన్.....ఆకట్టుకున్న ర్యాలి




శ్రీకాళహస్తి,ఏప్రిల్ 26 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి మున్సిపల్ కమిషనర్ భవాని ప్రసాద్ సారథ్యంలో జనగణనకు సంబంధించి ఆదివారం 5కె రన్ కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం మున్సిపల్ కార్యాలయం వద్ద నుంచి భారీ ఎత్తున ర్యాలి నిర్వహించారు. పట్టణంలో సాగిన ర్యాలిపై ప్రజల్లో చర్చ మొదలైంది. ర్యాలి ప్రారంభించిన కమిషనర్ భవాని ప్రసాద్‌మాట్లాడుతూ జనగణనపై ప్రజలో అర్థం లేని అపోహాలున్నాయన్నారు. తమ కుటుంబం సమాచారం అందిస్తే ఏదో జరిగిపోతుందనే అపోహ నుంచి బయట పడాలన్నారు. ఇది మన భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ముఖ్యంగా ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొనుటకుఈ యాప్ ఎంతో ఉపయోగపడుతుందని కమిషనర్ భవాని ప్రసాద్ అందించారు. అయితే జనగణనకు సంబంధించి అధికారులు సిబ్బంది, ప్రజా ప్రతినిధులు ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు విజయకుమార్‌నాయుడుమాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు సర్వేకు ఇంటి వద్దకు వచ్చినపుడు ప్రతి ఒక్కరు తమ కుటుంబానికి సంబంధించిన సమాచారాన్ని ఇచ్చి సహకరించాలని సూచించారు. సమగ్ర సమాచారం అందిస్తే దేశ,రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములౌతామన్నారు. అయితే మీరిచ్చే సమాచారాన్ని అధికారులు, ప్రభుత్వ గోప్యంగా ఉంచుతారన్నారు. ఈ కార్యక్రమాల్లో తొట్టంబేడు ఎంపిడిఓ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

### శ్రీసిటీ ఈ-పాక్ పరిశ్రమలో అగ్ని ప్రమాదం



సత్యవేడు, ఏప్రిల్ 26 ప్రభాతవార్త: తిరుపతి జిల్లా శ్రీసిటీ పారిశ్రామిక వాడలోని ఈ పాక్ పరిశ్రమలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదం శనివారం రాత్రి సంభవించింది. పరిశ్రమలో ఏర్పడ్డ మంటలను అక్కడపనిచేసే కార్మికులే రంగంలోకి దిగి అదుపు చేయడంతో ఎలాంటి ప్రాణ నష్టం వాటిల్లకుండా పెను ప్రమాదం తప్పింది. వివరాలు ఇలా... శ్రీసిటీ పరిధిలోని చిగురుపాళెం గ్రామానికి సమీపంలో నడుస్తున్న ఈ పాక్ పరిశ్రమలో అనుకోకుండా శనివారం రాత్రి సమయంలో మంటలు చెలరేగింది. దీంతో అగ్ని ప్రమాద సమాచారాన్ని స్థానిక అగ్నిమాపక అధికారులకు తెలియజేశారు. అగ్నిమాపక కేంద్ర అధికారి రాజయ్య ఆధ్వర్యంలో అగ్నిమాపక సిబ్బంది పలువురు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అయితే ఫైర్ సిబ్బంది వచ్చే లోపే అప్రమత్తమైన కార్మికులు హుటాహుటిన రంగంలోకి మంటలు వ్యాపించకుండా అదుపు చేయడం జరిగింది. దీంతో ప్రాణ నష్టం తప్పింది. దాదాపు 10 లక్షల రూపాయలు ఆస్తి నష్టం వాటిల్లినట్లు ఈ సందర్భంగా సత్యవేడు అగ్నిమాపక కేంద్ర అధికారి రాజయ్య పేర్కొన్నారు. అగ్ని ప్రమాదం ఏర్పడినప్పుడు తీసుకోవాల్సిన చర్యలు, మంటలను ఆర్పే విధానం తదితర అంశాలపై కంపెనీ కార్మికులకు ఇప్పటికే శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. శిక్షణ తీసుకున్న కార్మికులే ఈ పాక్‌కంపెనీలో అగ్ని ప్రమాదంసంభవించిన దీటుగా ఎదుర్కొని మంటలను ఆర్పి వేశారన్నారు. కాగా ఈ పాక్ కంపెనీలో ఏసీలకు సంబంధించి కంప్రెసర్, వాషింగ్ మిషన్ల విడి భాగాలను తయారు చేసి ఆయా కంపెనీలకు పంపుతున్నారు.

## రేణిగుంట నందు వజ్రప్రహార్ నిర్బంధ తనిఖీలు

**-స్వయంగా తనిఖీలు నిర్వహించిన జిల్లా ఎస్పీ -169 ద్విచక్ర వాహనాలు, 20 ఆటోలు సీజ్ -18 అనుమానితులు గుర్తింపు**



రేణిగుంట, ఏప్రిల్ 26 ప్రభాతవార్త: రేణిగుంట మండలం కరకంబాడి పంచాయతీ పంచాయతీ తారక రామానగర్ ప్రాంతాన్ని 250 మంది పోలీసుల బలగాలు జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ఆధ్వర్యంలో ఒక్కసారి ఆదివారం ఉదయం చుట్టుముట్టాయి. ఆ ప్రాంత ప్రజలకు ఏం జరుగుతుందో అర్థం కాలేదు. ఒకసారి అంత పెద్ద సంఖ్యలో పోలీసులు మోహరించడంతో కాలనీవాసులు భయాందోళనకు గురయ్యారు. పోలీసులు, ఎక్సైజ్, ఆర్టిఏ, ఈగల్, ఆర్మడ్ పోలీస్, డాగ్ స్క్వాడ్, రెవిన్యూ అధికారులు సిబ్బంది నిర్బంధ తనిఖీల్లో పాల్గొన్నారు. తనిఖీల సమయంలో డ్రోన్ కెమెరాలను వినియోగించారు. తారక రామానగర్ లోని సుమారు 10000 గృహాలలో తనిఖీ చేసి దాదాపు 20,000 మందిని విచారించారు. పిల్లలు నివాసముంటున్న వారిని క్షుణ్ణంగా విచారించి ఆధార్ కార్డులను పరిశీలించారు. రికార్డులు సరిగా లేని 169 ద్విచక్ర వాహనాలను, 20 ఆటోలను స్వాధీనం చేసుకొని సుమారు 18 మంది అనుమానితులను గుర్తించి వారి వేలిముద్రలు సేకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ సుబ్బరాయుడు మాట్లాడుతూ వజ్రప్రహార్ నిర్బంధ తనిఖీలకు సహకరి ంచిన ప్రజలను ఆయన అభినందించారు. ప్రతి వ్యక్తి యూనిఫామ్ లేని పోలీస్‌గా భావించి పోలీసులకు సహకరిస్తూ సమాజానికి ఉపయోగపడాల న్నారు. అత్యవసర సమయాల్లో 112 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయవచ్చ న్నారు. గంజాయి తదితర మాదకద్రవ్యాలు విక్రయించినా, కొన్నా, రవాణా చేసినా, చట్టరీత్య నేరమని అలాంటి కార్యకలాపాలు జరిగితే 1972 టోల్ ఫ్రీ నంబర్ ను వినియోగించు కోవచ్చన్నారు. సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచబడ తాయన్నారు. రాష్ట్రాన్ని డ్రగ్స్, నేర రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ప్రధాన అజండాగా తెలిపారు. మెరుపు దాడుల్లో డిఎస్‌పి శ్రీనివాసరావు, పలువురు అడిషనల్ ఎస్పీలు, డీఎస్పీలు, సిఐలు, ఎస్సైల లతోపాటు రేణిగుంట అర్బన్ సీఐ జయచంద్ర, ఎస్సై ధర్మారెడ్డి, పెద్ద సంఖ్యలో పోలీసులు పాల్గొన్నారు.

## కైలాస్‌ధామం దాతలకు ప్రత్యేక పోర్టల్

**-విరాళాల సేకరణకు కమిటీ యాప్ రూపకల్పణ**
**-ఎంఎల్ఏ పులివర్తి నాని రూ.10 వేలు మొదటి వితరణ**



చంద్రగిరి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త: కైలాస్‌ధామం నిర్మాణ పనులకు విరాళాలు అందించే దాతల కొరకు కైలాస్‌ధామం కమిటీ రూపొందించిన ప్రత్యేక పోర్టల్‌ను ఎంఎల్ఏ పులివర్తి నాని ప్రారంభించారు. దాతల సహకారంతో నిర్మాణ పనులు చేపట్టిన కమిటీ సభ్యులు ప్రత్యేక యాప్‌ను రూపొందించారు. ఈ నేపథ్యంలో ఆదివారం నిర్మాణ పనుల పరిశీలనకు విచ్చేసిన ఎంఎల్ఏ యాప్‌ను ఆవిష్కరించి మొదటగా తాను వ్యక్తిగతంగా రూ.10 వేలు స్కాన్ చేసి వితరణ గావించారు. ఈ క్రమంలో పలువురు దాతలు తమవంతుగా స్కాన్‌చేసి నగదు వితరణ చేశారు. అనంతరం నిర్మాణ దశలో వున్న పరిపాలనా భవనం, కర్మక్రియల భవనం, ఇమ్మిగ్రేషన్ భవన పనుల పురోగతిని పరిశీలించారు. ఇంజినీర్ రాజులగారి మనోహర్ రెడ్డి పనుల పురోగతిని ఆయనకు వివరించారు. దాతల సౌకర్యార్థం రూపొందించబడిన యాప్ ద్వారా వితరణ గావించి నిర్మాణ పనుల పురోగతికి ఎంఎల్ఏ కోరారు. కైలాస్‌ధామం కమిటీ కార్యదర్శి, రిటైర్డ్ ప్రిన్సిపాల్ నాగరాజ నాయుడు తనవంతుగా రెండవ విడత రూ.3 లక్షలు, నరశింగాపురంకు చెందిన కొత్తపాటి ఈశ్వర్ రెడ్డి రూ.50,116/-లు చెక్‌లను ఎంఎల్ఏకి అందజేశారు. దాతలకు ఎంఎల్ఏ కృతజ్ఞతలు తెలిపారు. అంతకు ముందు రెడ్డివీధిలో నూతనంగా నిర్మిస్తున్న గుర్రప్ప దేవాలయ మోల్డింగ్ పనులను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు వీరంగారి రమేష్ రెడ్డి, సభ్యులు ఓంకార్ భరత్‌రాజ్, డాక్టర్ వాసు, టిడిపి మండల అధ్యక్షుడు ఏజి పల్లి బాల, మార్కెట్‌యార్డు చైర్మన్ గౌస్‌భాషా, ప్రధాన కార్యదర్శి కొండూరు ప్రవీణ్ రాయల్, సింగిల్‌విండో చైర్మన్ రాజులగారి వినోద్‌కుమార్ రెడ్డి, టిడిపి పనపాకం క్లస్టర్ ఇన్‌చార్జ్ మేడసాని కుమార్, నాయకులు అగరాల జయచంద్రారెడ్డి, కన్నయ్య నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## నాదెండ్లకు కోలా నివాళులు



శ్రీకాళహస్తి,ఏప్రిల్ 26 ప్రభాతవార్త: ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కర్‌కు రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షుడు,మాజీ శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ కోలా ఆనంద్‌కుమార్ నివాళులర్పించారు. వారి చిత్రపటానికి పూల మాలలు వేసి సంతాపం తెలిపారు. జనసేన పిఏసి చైర్మెన్ నాదెండ్ల మనోహర్ వారి కుటుంబసభ్యులను ఓదార్చారు. హైదరాబాదులోని జూబ్లీ హిల్స్‌లోని వారి నివాసానికి వెళ్ళి నివాళులర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని దేవుని ప్రార్థిస్తున్నట్లు వివరించారు.

## టిడిపి బలోపేతానికి కృషి చేద్దాం



శ్రీకాళహస్తి ఏప్రిల్ 26 ప్రభాత వార్త: ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయంఖి అనే నినాదంతో గడచిన నాలుగు దశాబ్దాలుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న తెలుగుదేశం పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేద్దాం అని తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గ నాయకులు పిలుపునిచ్చారు. తిరుపతి పార్లమెంటు కమిటీలో వివిధ హోదాలలో నియమితులైన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుల పదవీ ప్రమాణస్వీకార కార్యక్రమం తిరుపతి పట్టణంలో జరుగగా, శ్రీకాళహస్తి నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులను టిడిపి నాయకులు ఘనంగా సన్మానిం చారు. శ్రీకాళహస్తి నియోజకవర్గానికి చెందిన రంగినేని చెంచయ్య నాయుడు లోకేశ్వరి ఉపాధ్యక్షులుగా, వి.అనిత అధికార ప్రతినిధిగా, గాలి కృష్ణవేణి కార్యనిర్వాహక కార్యదర్శిగా, వెంకటసుబ్బయ్య కార్యదర్శిగా పదవీ ప్రమాణస్వీకారం చేసిన శుభ సందర్భంగా పలువురు వారిని దుశ్శాలువాతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యుడు ఎస్‌సివి నాయుడు, విశ్వబ్రాహ్మణ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జి.దశరథాచారి, వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన సలహా మండలి సభ్యులు రాష్ట్ర కార్యదర్శి యం.సుబ్బయ్య, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షుడు కె.సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జనాభా గణాంకాల అవగాహన ర్యాలీ




నాయుడుపేట, ఏప్రిల్ 26 ప్రభాతవార్త: లెక్కల్లో మనమంతా అభివృద్ధిలో మనమంతా అంటూ నాయుడుపేట పురపాలక సంఘం కమిషనర్ షేక్ ప్రజరుల్లా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు ఈ అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగిందని అన్నారు. అనంతరం కమిషనర్ ప్రజరుల్లా మాట్లాడుతూ ఇండ్ల జాబితా మరియు ఇండ్ల గణన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని ప్రజలంతా కూడా సంబంధిత అధికారులకు సహకరించాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన ఈ మంచి కార్యక్రమాన్ని స్వయంగా మీరే ఆన్ లైన్ మీ వివరాలను భక్తి చేసుకోవచ్చని మే నెల ఒకటో తేదీ నుండి 30వ తేదీ వరకు ఈ కార్యక్రమం జరగనుందని వారు అన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ వారి ఇంటి వివరాలను సంబంధిత అధికారులు వచ్చినప్పుడు సక్రమంగా వివరాలను అందించి ప్రజలు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, మెప్మా సిబ్బంది, తదితరులు పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించే విధంగా ఈ ర్యాలీ చేపట్టడం జరిగిందని ఆయన అన్నారు.

**వదంతులు నమ్మొద్దు...**

## అవసరానికి మించి ఇంధనం నింపుకోవద్దు

**ఆర్డీవో భానుప్రకాశ్ రెడ్డి**



శ్రీకాళహస్తి ఏప్రిల్ 26 ప్రభాతవార్త : ఇంధన కొరతపై సోషల్ మీడియాలో వస్తున్న తప్పుడు వార్తలను చూసి వాహనదారులు ఆందోళన చెందవద్దని శ్రీకాళహస్తి ఆర్డీవో భానుప్రకాశ్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆదివారం పట్టణంలోని ఊరందూరు ఫ్లైఓవర్ సమీపంలో గల ఇండియన్ పెట్రోల్ బంకును ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ.. శ్రీకాళహస్తి పరిధిలోని 14 బంకుల్లో ప్రస్తుతం 7 బంకుల్లో పెట్రోల్, డీజిల్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వాహనదారు లు ఆందోళనతో అవసరానికి మించి (10 లీటర్ల బదులు 30 లీటర్లు) ట్యాంక్ ఫుల్ చేసుకోవడం వల్లే తాత్కాలికంగా కొరత ఏర్పడుతోందన్నారు. బంక్ నిర్వాహకులు ఇప్పటికే నగదు చెల్లించారని, మరో రెండు మూడు రోజుల్లో నిల్వలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తాయని స్పష్టం చేశారు. పెట్రోల్ బంకుల్లో బాటిళ్ల లేదా క్యాన్లలో ఇంధనం నింపకూడదని... నిల్వలు ఉండి కూడా ఖనో స్టాక్ఖి బోర్డులు పెడితే సదరు బంకుల లైసెన్సులను రద్దు చేస్తామన్నారు. వాహనదారులు అత్యవసరానికి మించి ఇంధనం కొనుగోలు చేయవద్దన్నారు. ఈ తనిఖీల్లో శ్రీకాళహస్తి తహసీల్దార్ టీవీ సుబ్రహ్మణ్యం, డిప్యూటీ తహసీల్దార్ ప్రేమ్ కుమార్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## వేసవి తాపానికి గురైన...ఆవును కాపాడిన ఎస్ఐ



రామచంద్రాపురం, ఏప్రిల్ 26 ప్రభాతవార్త : వేసవిలో వడదెబ్బకు గురైన ఓ ఆవు పొలంలో పడిపోయి మృత్యువుతో పోరాడుతన్న సమయంలో ఎస్.ఐ భక్తవత్సలం నీళ్ళు తాగించి ప్రాణాలు కాపాడిన సంఘటన జరిగింది. ఆదివారం మండలంలోని గణేశ్వరపురం పంచాయతీ శాఖమూరికండ్రిగ వద్ద పొలాలో అమరావతి అనే మహిళా రైతు తన పాడి ఆవును మేత కోసం వెళ్ళిన అనంతరం, ఓ చెట్టుకు కట్టివేసి ఇంటికి వెళ్ళింది. మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో ఆవుకి తాగునీరు లేక వేసవి తాపానికి కింద పడి కొట్టుమిట్టాడుతన్న సమయంలో, విధులు నిమిత్తం ఆ ప్రాంతంలో ఎస్ఐ పర్యటిస్తుండగా కింద పడిన ఆవును గమనించాడు. వెంటన ఆవు దగ్గరకు వెళ్ళి చూడగా, ఆవు నీటి కోసం తపిస్తుందని గ్రహించి, వెంటనే తన వాహనంలో వున్న వాటర్‌ను తాగించి ఆవును కాపాడి తన మానవత్వాన్ని చాటుకున్నాడు. ఈ సంఘటనను చూసి స్థానికులు పాడి ఆవు యజమాని ఎస్ఐ భక్తవత్సలంకు కృతజ్ఞతలు తెలిపారు.

## వీర బ్రహ్మం జీవసమాధి ఆరాధన

శ్రీకాళహస్తి,ఏప్రిల్ 26 ప్రభాతవార్త:



శ్రీకాళహస్తి -పిచ్చాటూరు మార్గంలోని మున్సిపల్ కార్యాలయం సమీపంలోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఆదివారం బ్రహ్మంగారి జీవసమాధి సందర్భంగా ఆరాధన కార్యక్రమాలను ఏర్పాటు చేసారు. ఉదయం నుంచి ఆలయంలో స్వామి చిత్రపటాలకు ప్రత్యేక పూజలు,ఆరాధనలతో పునీతం చేసారు. సమాజం కోసం దూర దృష్టితో భవిష్యత్తును సమాజానికి అందించి తాను జీవసమాధిలో వెళ్ళారని వివరించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మధ్యాహ్నం సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమాలను కన్వీనర్ చంద్రాచ్చారి, మాజీ ధర్మకర్తల మండలి సభ్యురాలు బి.రేణుకాదేవి, సంఘ సభ్యులు మోహనాచారి, పన్నీరాచారి, రమేష్,మునస్వామిచారి, రాజేష్,రమణయ్య ఆచారి,డి.చంద్ర, హరి, ఆర్, రమేష్,సిద్దులయ్య, జమృద్‌బాషా,దశరధాచ్చారి తదితరులు పాల్గొని కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా జీవసమాధి కార్యక్రమాలను అభిషేకాలను నిర్వహించిన బ్రహ్మశ్రీ శివకుమారాచార్యులు, బ్రహ్మశ్రీ కిషోర్,కుమారాచార్యులను సంఘం తరఫున ఘనంగ సత్కరించారు.

## భక్తుల రద్దీతో పోటెత్తిన కాణిపాకం

కాణిపాకం, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:



కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయకస్వామి ఆలయం ఆదివారం భక్తుల రద్దీతో పోటెత్తింది. ఆలయంలో సాధారణంగా వారంతపు రోజుల్లో భక్తుల రద్దీ వుంటుంది. ఈ మేరకు ఆదివారం ప్రభుత్వ సెలవు దినం కావడంతో పాటు పాఠశాలలకు వేసవి సెలవులు రావడంతో ఆలయ దర్శనార్థం వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. దీంతో ఆలయంలో ఉదయం నుండి రాత్రి వరకు క్యూ లైన్లు అన్ని భక్తులతో పోటెత్తాయి. రద్దీ కారణంగా వంద రూపాయల శీఘ్ర దర్శనం, 150 రూపాయల అతి శీఘ్ర దర్శనం టిక్కెట్లు తీసుకున్న భక్తులు సైతం సుమారు 3, 4 గంటల సమయం క్యూ లైన్లలో వేచి వుండాల్సిన పరిస్థితి ఏర్పడింది. రద్దీ దృష్ట్యా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేపట్టారు.

## లోకా ఫౌండేషన్ స్పందనకు క్రీడా యువత వందనం

-వాలీబాల్ టోర్నమెంట్ పోటీల నిర్వహణకు లోకా ఫౌండేషన్ చొరవ
-యువత వినతిపై స్పందించిన లోకా ఫౌండేషన్

వరదయ్యపాలెం, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:



యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడానికి ఈ ప్రాంత యువతను క్రీడలలో ప్రోత్సహించడానికి తొలినుంచి సహాయ సహకారాలు అందిస్తూ చొరవ చూపుతున్న లోకా ఫౌండేషన్ సామాజిక దృక్పథం అభినందనీయం అని యువత హర్షం వ్యక్తం చేశారు. వరదయ్యపాలెం, బీఎన్ కండ్రిగ మండలాల్లో టోర్నమెంట్ పోటీల నిర్వహణకు చొరవ తీసుకోవాలని ఇటీవల యువత లోకా ఫౌండేషన్ వారికి విన్నవించారు. యువత వినతిపై సానుకూలంగా స్పందించిన లోకా ఫౌండేషన్ యాజమాన్య ప్రతినిధులు వరదయ్యపాలెం.బీఎన్ కండ్రిగ మండలాల్లో వాలీబాల్ టోర్నమెంట్ పోటీలను నిర్వహించేందుకు అంగీకరించడంతో యువత లోకా ఫౌండేషన్ వారికి మరియు ఆచార్య ఆనంద గిరిదాసాజీ, లోకేష్ దాసాజీ, సునీల్ దాసాజీ,గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్‌లో అన్ని మండలాలలో క్రీడల టోర్నమెంట్ పోటీలను నిర్వహించేందుకు కృషి చేస్తామని లోకా ఫౌండేషన్ ప్రతినిధి సునీల్ దాసాజీ గారు హామీ ఇవ్వడంతో యువత, వ్యాయామ ఉపాధ్యాయులు, వ్యాయామ దర్శకులు లోకా ఫౌండేషన్ యాజమాన్య ప్రతినిధులు సునీల్ దాసాజీకి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. పోటీల్లో పాల్గొనదల్చిన టీమ్.లు మే నెల 3వ తేదీ లోగా తమ తమ టీమ్ పేర్లను నమోదు చేసుకోగలరని టోర్నమెంట్ నిర్వాహకులు తెలిపారు. టీమ్‌ల నమోదు ఇతర వివరాలకు వరదయ్యపాలెం మండలం షేక్ అబ్దుల్ 7207455574, బీఎన్ కండ్రిగ మండలం పురుషోత్తం 8096920816, ప్రోగ్రామ్ ఇన్చార్జ్ పిడి బందిల కుమార్ 9441136183 ఈ నంబర్లకు సంప్రదించగలరని తెలిపారు.

## రెండోరోజూ పెళ్ళిమండంపై శ్రీనివాసుడు

తిరుమల,ఏప్రిల్ 26ప్రభాతవార్తప్రతినిధి:



నారాయణగిరి ఉద్యానవనాల్లో జరుగుతున్న పద్మావతి పరిణయోత్సవాలు రెండో రోజు వైభవంగా జరిగాయి.పద్మావతీ పరిణయోత్సవాల్లో రెండో రోజుకు ప్రత్యేకత ఉంది. ఆదివారం సాయంత్రం మలయప్ప స్వామివారు అశ్వ వాహనాన్ని అధిరోహించి , వేరు వేరు బంగారు తిరుచ్చీలపై శ్రీదేవి భూదేవి అనుసరించగా నారాయణగిరి ఉద్యానవనానికి చేరుకున్నారు. స్వామివారికి అమ్మవార్లకు ఎదుర్కోలు, పూలబంతులాట, నూతన వస్త్రధారణ తదితర కార్యక్రమాలు పూర్తయిన తరువాత కొలువు జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈఓలోకనాథం దంపతులు, ఆలయ పారుపత్తేదార్ హిమత్‌గిరి, భక్తులు పాల్గొన్నారు.

## నేడు జిల్లా కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

-జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
-జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్

తిరుపతి కలెక్టరేట్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :



తిరుపతి జిల్లా కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ ఆదివారం మీడియాకు తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జీవో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్స్ అప్ లో పంపిస్తున్నా మని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నా మన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## వైభవంగా గ్రీన్ మార్క్ హాస్పిటల్స్ ప్రారంభం

తిరుపతి హెల్త్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:



అత్యాధునిక పద్ధతిలో వైద్య సేవలు అందించేందుకు తిరుపతిలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రీన్ మార్క్ హాస్పిటల్స్‌ను ఆదివారం వైభవంగా ప్రారంభించారు. స్థానిక రెడ్డి అండ్ రెడ్డి కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆస్పిటల్ ప్రారంభోత్సవానికి ప్రముఖ ఆర్తో స్పెషలిస్ట్ డాక్టర్ ఏవి గురవారెడ్డి, విద్యానికేతన్ ఎయిడెడ్ అప్పర్ ప్రైమరీ స్కూల్ వ్యవస్థాపకులు బెడుదూరు రోశయ్య ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి అధినేతలు డాక్టర్ దినేష్ కుమార్ దొడ్ల, డాక్టర్ పి. కల్పన మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం, అడ్వాన్సుడ్ ఆర్థోపెడిక్ ట్రామా నుండి జాయింట్ రీప్లేస్మెంట్ వరకు మల్టీ స్పెషాలిటీ సేవలు ఒకేచోట అందించాలని ఉద్దేశంతో గ్రీన్ మార్క్ హాస్పిటల్ ను స్థాపించామన్నారు. ఇక్కడ అన్ని రకాల ఆర్థోపెడిక్ వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. విరిగిన ఎముకులకు అధునాతన పద్ధతులు శస్త్ర చికిత్సలు, 24/7ఎమర్జెన్సీ ట్రామా, క్రిటికల్ కేర్ వైద్య సదుపాయాలు, అరిగిన కీళ్ళకు నాణ్యతతో కూడిన కీళ్ల మార్పిడి చికిత్స. స్పోర్ట్స్ ఇంజరీస్ కు చికిత్స. వెన్నుపూస, నరాలకు సంబంధించిన స్పాండై లోసిస్, సయాటిక, డిస్క్ సమస్యలకు చికిత్స అందిస్తామన్నారు. తమ హాస్పిటల్‌లో ప్లాస్టిక్ సర్జరీ, డెంటస్ట్రీ, న్యూరో సర్జరీ, న్యూరాలజీ, ఫిజియోథెరపీ, యూరాలజీ, జనరల్ లాప్రోస్కోపిక్ సర్జరీ, జనరల్ మెడిసిన్, అంటు వ్యాధులు, పలమనాలజీ, అడ్వాన్స్డ్ ల్యామినర్ ఫ్లో, అత్యాధునిక పరికరాలతో కూడిన ఆపరేషన్ థియేటర్లో అందుబాటులో ఉన్నాయన్నారు. వీటిని రోగులు సద్వినియోగం చేసుకోవాలని, ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు, పొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజులు రెడ్డి, తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాష్ రెడ్డి కుడ చైర్మన్ ముక్కు రూపానంద రెడ్డి, డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం, డాక్టర్ దగ్గుమాటి శ్రీహరిరావు, డాక్టర్ యుగంధర్, జెబి శ్రీనివాసులు, బి.రామ్ మనోహర్‌తో పాటు పలువురు వైద్యులు, ప్రముఖులు పాల్గొన్నారు.

## బి.వి.బిలో ముగిసిన 14వ జాతీయ సమైక్యత శిబిరం

తిరుపతి విద్య, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :




స్థానిక భారతీయ విద్యాభవన్ శ్రీ వేంకటేశ్వర విద్యాలయంలో నిర్వహించిన 14వ జాతీయ సమైక్యత శిబిరం (నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంప్-2026) ఆదివారం ఘనంగా ముగిసింది. ముగింపు సమావేశం ఉత్సాహంగా జరిగింది.కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డా. నడింపల్లి సత్యనారాయణ రాజు మాట్లాడుతూ భారతదేశం వివిధ సంస్కృతుల సమ్మేళనమని, విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధికి ఆధునిక విద్యతో పాటు పంచకోశాల అవగాహన అవసరమని పేర్కొన్నారు.ముఖ్య అతిథి డా. ఎన్. రమేష్ కుమార్ (ఐఏఎస్, వి రమణ) విద్యార్థులు వివిధ మార్గాల ద్వారా జ్ఞానం పెంపొందించుకుని లక్ష య సాధనలో కృషి చేయాలని సూచించారు.విశిష్ట అతిథి శ్రీ పోలీ మెనచరి భారతీయ విద్యాభవన్ విలువలతో కూడిన విద్యతో పాటు జాతీయ సమైక్యత శిబిరాల ద్వారా దేశభక్తి పెంపొందిస్తున్నదని తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసి, అతిథులను సత్కరించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీమతి డి. పద్మజ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## దేవాదాయశాఖ కార్యదర్శిచే దోష నివారణ పూజలు

శ్రీకాళహస్తి,ఏప్రిల్ 26 ప్రభాతార్త:



శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహిమాన్విత రాహుకేతుదోష నివారణ పూజలను రాష్ట్ర దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ హరిజవహర్ కుటుంబసభ్యులతో కలసి జరిపించుకున్నారు. వారు ఆదివారం ఆలయానికి రాగా దక్షిణ గోపురం వద్ద వారికి ఆలయ మర్యాదలతో వేదపండితులతో ఆలయ ఇఓ బికె వెంకటేశులు,ధర్మకర్తల మండలి చైర్మెన్ కొట్టు సాయిప్రసాద్,అర్చకులు,అధికారులు స్వాగతం పలికారు. పూజలు జరిపించుకున్న వారికి స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వారికి చైర్మెన్ కొట్టె సాయి ప్రసాద్,ఇఓ బికె వెంకటేశులు స్వామి అమ్మవార్ల చిత్రపటాలను అందించారు. వేదపండితులు ప్రత్యేకాశీర్వచనాలు అందించారు. ఏర్పాట్లును ఆలయ ఇఇ శ్రీనివాసులురాజు, విద్యాసాగర్‌రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్లు వెంకటస్వామి, సుదర్శనం నాయుడు, పర్యవేక్షకుడు నాగభూషణం యాదవ్, ఎపిఆర్ఓ రవి పర్యవేక్షించారు. పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధానార్చకులు సంబంధం గురుకుల్ పర్యవేక్షించారు.

# తిరుపతి డివిజన్

## శ్రీ ఉమామహేశ్వర స్వామి రెండవ వార్షికోత్సవం వేడుకలు

సత్యవేడు, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:



సత్యవేడు మండలం ఇరుగుళం గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ ఉమామహేశ్వరస్వామి ఆలయంలో రెండవ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎంపీపీ, ఆలయ ధర్మకర్త ప్రతిమ సుశీల్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో రెండవ వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు జరిగింది. ఈ నేపథ్యంలో ఆదివారం ఉదయం ఆలయ అర్చకులు ఉమామహేశ్వరస్వామి మూల విరాట్‌కు పంచామృతాలు, సుగంధ ద్రవ్యాలు, పంచద్రవ్యాలతో అభిషేకం నిర్వహించిన తరువాత వివిధ పుష్పాలతో స్వామివారిని అలంకరించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ప్రతిమ సుశీల్‌కుమార్‌రెడ్డి చేతుల మీదుగా ప్రత్యేక హోమం జరిపించారు. ఈ క్రమంలో భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం జరిగింది. తదనంతరం ఉత్సవమూర్తులు ఆలయం చుట్టూ ప్రదర్శనంగా ఊరేగించారు. భక్తులందరికి ఆలయ నిర్వాహకులు తీర్థ ప్రసాదాలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## తిరుపతి జిల్లాలో ఇంధన కొరత తీవ్రం

-పెట్రోల్ బంకుల వద్ద క్యూ కట్టిన జనం

తిరుపతిరూరల్, ఎప్రిల్26 ప్రభాతవార్త:



తిరుపతి జిల్లా వ్యాప్తంగా పెట్రోల్, డీజల్ కొరత తీవ్రంగా మారింది. జిల్లా పరిధిలోని పలు పట్టణాలు, గ్రామాల్లో పెట్రోల్ బంకుల్లో ఇంధనం అందుబాటులో లేకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో బంకుల్లో వద్ద కిలోమీటర్ల మేర క్యూలు కనిపిస్తున్నాయి.

### పలు బంకులు మూసివేత:

ఇంధన నిల్వలు పూర్తిగా ఖాళీ కావడంతో జిల్లాలోని కొన్ని పెట్రోల్ బంకులు తాత్కాలికంగా మూసివేయబడ్డాయి. దీంతో మిగిలిన బంకులపై ఒత్తిడి పెరిగి వాహనదారులు గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది.

### జీవనోపాధిపై దెబ్బ:

ఆఫీసులకు వెళ్లే ఉద్యోగులు, విద్యార్థులు, అత్యవసర పనుల కోసం ప్రయాణించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ఆటో, క్యాబ్ డ్రైవర్లు 'రోజువారీ ఆదాయం లేక కష్టాల్లో పడ్డాం' అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### ముందస్తు నిల్వల కోసం పోటీ:

ఇంధనం ఎప్పుడు అందుబాటులోకి వస్తుందో స్పష్టత లేకపోవడంతో వాహనదారులలో అలజడి మొదలై...క్యాన్లతో క్యూ కడుతున్నారు. దీంతో కొద్దిసేపట్లోనే నిల్వలు అయిపోతున్నాయని బంకు నిర్వాహకులు చెబుతున్నారు. ఇంధన సరఫరా ఎప్పటికి సాధారణ స్థితికి వస్తుందో తెలియక ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

### జిల్లాలో 185 పెట్రోల్ బంకులు:

జిల్లాలో మొత్తం 185 పెట్రోల్ బంకులు ఉండగా అందులో 6 బంకుల్లో పెట్రోల్, డీజిల్ లేక మూతపడినట్లు అధికారులు తెలిపారు. భారతీయ పెట్రోల్ బంకులు-48, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ - 68, హిందుస్థాన్ పెట్రోలియం - 50, నయార -14, రిలయన్స్-5 పెట్రోల్ బంకులు ఉన్నట్లు తెలిపారు. ఇంధన సరఫరా లోపం కారణంగానే ఈ పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన

-సాగు పద్ధతులపై రైతులకు దిశా నిర్దేశం

కేవీబీపురం, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:

మండలంలోని కాట్రపల్లి పంచాయతీ సచివాలయంలో వ్యవసాయ అధికారులచే ప్రకృతి వ్యవసాయంపై అవగాహన శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అనూహ్యంగా మారుతున్న వాతావరణ పరిస్థితులు, అధిక ఎండలు వలన రాబోవు రోజుల్లో తీవ్ర కరువు కాటకాలు, కొన్ని కొన్ని ప్రాంతాల్లో అధిక వర్షపాతాలు నమోదయ్యే సూచనలు ఉండడం కావున వాతావరణ మార్పులకు దీటుగా వ్యవసాయ దారులు జాగ్రత్త పడేలా చూడాలని చెప్పడం జరిగింది. ఇలాంటి పరిస్థితుల ద్వారా ఎలా వ్యవసాయం చేయాలనేది, ఎలాంటి సాగు చేయాలి, సాగు పద్ధతుల ద్వారా ఎలాంటి పంట వేయచ్చు, అలాగే ఏటీఎం మోడల్ పద్ధతుల ద్వారా ఎలాంటి సాగు చేయాలనే అంశంపై మండల వ్యవసాయ అధికారులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. దీంతో పాటు తమ సిబ్బందికి శిక్షణ ఇచ్చి వారి ద్వారా రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పిస్తూ వాతావరణ మార్పులకు తట్టుకునే విధంగా రైతులను ప్రోత్సహిస్తూ ఎక్కువ విస్తీర్ణంలో పంటలను వేయించి అధిక దిగుబడులను రాబట్టే విధంగా సాగు చేయించేలా చర్యలు తీసుకోవాలని వెల్లడించడం జరిగింది. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మురళీకుమార్, వెంకట చలపతి, విలేజ్ అసిస్టెంట్ సిబ్బంది, సీఆర్పీలు, ఐ సీఆర్పీలు పాల్గొన్నారు.

## వివాహ వేదిక కోశాధికారిగా గోపిరాజు నియామకం

విజయపురం, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:



తిరుపతి క్షత్రియ వివాహ వేదిక నూతన కార్యవర్గం ఆదివారం పుత్తూరులో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఈ సందర్భంగా విజయపురం మండలానికి చెందిన జగదాభి గోపిరాజు ఎన్నికయ్యారు. అనంతరం గోపిరాజు మాట్లాడుతూ తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, ఉమ్మడి కర్నూలు అనంతపురం జిల్లాల క్షత్రియుల వివాహ సంబంధాలకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీధర్‌రాజు, డాక్టర్ సుభాషిణి, క్షత్రియ సంఘం నాయకులు యుగంధర్‌రాజు, డాక్టర్ రవిరాజు, డాక్టర్ పాతపాటి రవిరాజు, పలువురు క్షత్రియులు పాల్గొన్నారు.

## శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి జయంతి వేడుకలు

పుత్తూరు రూరల్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:

పుత్తూరు పట్టణంలోని బజారు వీధిలో వెలసిన శ్రీ వాసవీ కరికాల పరమేశ్వరి ఆలయంలో ఆదివారం అమ్మవారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం పట్టణంలోని ఆర్యవైశ్యులు దేవాలయం నుంచి కాపువీధి మీదుగా పాల కలశాలు తలపై పెట్టుకుని ఊరేగింపుగా దేవాలయానికి చేరుకున్నారు. దేవాలయంలోని ఉత్సవ విగ్రహానికి భక్తులు స్వహస్తాలతో అమ్మవారికి అభిషేకం చేశారు. అనంతరం ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు, అర్చనలు చేశారు. అలాగే ఆలయంలో గణపతి పూజ, కలశస్థాపన కలస పూజ ప్రత్యేక హోమాలు నిర్వహించారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలంకరణ మామిడాకు తోరణాలతో సుందరంగా అలంకరించారు. రాత్రి మంగళ వాయిద్యాలు నడుమ ప్రత్యేక పుష్పాలతో అలంకరించి అమ్మవారిని పురవీధుల్లో ఊరేగించారు.భక్తులు అమ్మవారికి మంగళ హారతులు ఇచ్చి పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.

# సునామిలా శివభక్తులు:వందల సంఖ్యలో అభిషేకాలు

## రాహుకేతుదోష నివారణ పూజలకు గంటల కొద్ది నీరిక్షణ చైర్మెన్, ఇఓ స్వీయ పర్యవేక్షణ

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 26 ప్రభాతవార్త**

దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయం మూడు రోజుల నుంచి భక్తులతో కిట కిట లాడుతుంది. ఈ నేపథ్యంలో ఆదివారం మధ్యాహ్నం నుంచి సునామిలా వచ్చిన భక్తులతో పట్టణం కిట కిట లాడింది.ఉదయం నుంచి భక్తుల తాకిడితో ఆలయంలో శివనామస్మరణతో పునీతమైంది. అయితే శివయ్య దర్శనం కోసం వచ్చిన భక్తులకు తిప్పలు తప్పటం లేదు. గేట్ల గందరగోళంతో తికమక పడుతున్నారు.ఎటు వెళ్ళాలో బయటకు ఎలా వెళ్ళాలో తెలియని స్థితి చోటు చేసుకుంది.

### చైర్మెన్,ఇఓ వ్యక్తిగత పర్యవేక్షణ:



శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీని ముందుగానే గుర్తించిన చైర్మెన్ కొట్టెసాయి ప్రసాద్ ఆలయ ఇఓ బికె వెంకటేశులు సమీక్షించుకున్నారు. విమర్శలు,ఆరోపణలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకున్నారు.ఈ నేపథ్యంలో ఆదివారం పొద్దుపొడవక ముందే ఇద్దరు క్యూలైన్ల వద్ద దర్శనం ఇచ్చారు. క్యూలైన్లలోభక్తులు ఇబ్బంది పడకుండా చైర్మెన్ కొట్టె సాయి ప్రసాద్ ఇటు అటు తిరుగుతూ భక్తులను సత్వరంగా దర్శనాలకు పంపారు.ఇక ఇఓ సుమారు 8గంటల పాటు కంచుగడప వద్ద నిల్చోని క్రమబద్ధీకరించారు. ముఖ్యంగా ఆయన కంచుగడప వద్ద నిల్చోని 'దళారుల ఆట కట్టించారని' చెప్పవచ్చు.ఇఓ అక్కడ నిలబడటంతో సెక్యూరిటి, హోంగార్డులు ధైర్యంగా దళారులను ప్రవేశించకుండా విధులు నిర్వహించారు.

### వేసవి, వరుస సెలవులతో పెరిగిన రద్దీ:

రాష్ట్రంలో వేసవి సెలవులు రావటం, తమిళనాడు ఎన్నికలు ముగియటం, వరుస సెలవులతో శ్రీకాళహస్తీశ్వరాలయం భక్తులతో కిట కిట లాడింది. దక్షిణ భారత దేశం నుంచే కాకుండా ఉత్తర భారత దేశం నుంచి కూడా భక్తులు సునామిలా వచ్చారు.అయితే క్యూలైన్లలోకి వచ్చిన వారు నిరాశ పడకుండా చైర్మెన్ కొట్టె సాయి ప్రసాద్, ఇఓ బికె వెంకటేశులు పసి బిడ్డలకు పాలు, వృద్దులు,మధ్యవయస్కులకు మజ్జిగ అందించారు. అంతేకాక వృద్దులు, గర్భిణీ మహిళలకు ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు చేసి ఆ క్యూలైన్ నుంచి అనుమతించారు. శీఘ్ర దర్శనం జరిపించి ప్రశంసలందుకున్నారు.అలాగే ఆలయ సిబ్బంది సూపరింటెండెంట్ నాగభూషణం, టెంపుల్ఇన్స్ పెక్టర్లు వెంకటస్వామి,సుదర్శనం నాయుడు,ఎస్పిఎస్ సిబ్బంది, సెక్యూటిరి సిబ్బంది సహాకరించారు.

### పుణ్యక్షేత్రంలో పోలీసు ఆంక్షలు:

శ్రీకాళహస్తీశ్వరాలయం రాత్రి 9.30గంటల వరకు దర్శనానికి అనుమతిస్తున్నారు. రాత్రి ఆలయంలో ఉన్న భక్తులు బయటకు రావటానికి రాత్రి పది గంటలు దాటుతుంది.అయితే పుణ్యక్షేత్రంలో పోలీసు ఆంక్షలతో దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తమిళనాడు నుంచి ప్రతి ఒక గంటకు బస్సులు వస్తున్నాయి. తమిళనాడు నుంచి రాత్రంతా బస్సులు వస్తుంటాయి., అయితే పోలీసులు శాంతి భద్రతలంటూ రాత్రి 10గంటలకు దుకాణాలు,హోటళ్ళు,ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు మూయమంటూ హంగామా సృష్టిస్తున్నారు. దీంతో రాత్రి పది గంటల తరువాత శ్రీకాళహస్తికి వచ్చిన భక్తులు కనీసం టీ కూడా దొరక్కుండా తిప్పలు పడుతున్నారు.ఈ సమస్యను స్థానిక శాసనసభ్యుని దృష్టికి కూడా తెచ్చారు. అయినా భక్తుల సమస్యల గురించి పట్టించుకునే దిక్కులేదని వాపోతున్నారు.ఎక్కడైతే సమస్యో? అక్కడ పోలీసులు గస్తి పెట్టి అదుపులో పెట్టవచ్చు కానీ దుకాణాలుమూయించినంత మాత్రానా సమస్య పరిష్కారం అయిపోతుందా? అనే విమర్శలు వినబడుతున్నాయి.

# తిరుపతి డివిజన్

## నేడు సంఘ మిత్రలకు మొబైల్ ఫోన్లు

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 26 ప్రభాతవార్త:**

శ్రీకాళహస్తిలో పని చేస్తున్న సంఘమిత్రలకు ప్రభుత్వం మంజూరు చేసిన మొబైల్ ఫోన్లను సోమవారం ఉదయం మున్సిపల్ కార్యాలయంలో శాసనసభ్యులు బొజ్జల వెంకటసుదీర్‌రెడ్డి అ ందిస్తారని తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. సంఘ మిత్రల సేవలను మరింత విస్తృతం చేయటానికి ప్రజలకు అందుబాటులో ఉండటానికి సమాచారాన్ని అందించుటకు మొంబైల్ ఫోన్లను అందిస్తున్నట్లు పార్టీ కార్యాలయం తెలిపింది. కాగా రేణిగుంట మండలం కొత్తపాళెంలో సాయంత్రం 4గంటలకు ఆర్ఓ ప్లాంట్‌ను ప్రారంభిచనున్నట్లు తెలిపారు.

## ఆర్‌టిసిబస్టాండులో యువతి మృతి



**తొట్టంబేడు, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తిలోని ఎపియస్ఆర్‌టిసి బస్టాండులో ఆదివారం ఓ గుర్తుతెలియని మహిళ శవాన్ని కనుగోనినట్లు టూటౌన్ సిఐ కె.నాగరాజు తెలిపారు.సుమారు 45 సంవత్సరాల వయస్సు కల్గిన ఆమె బహుశా అనారోగ్యంతో మృతి చెంది ఉండవచ్చునని భావిస్తున్నారు.ఆమె గురించి సమాచారం తెలిసిన వారెవరైనా పోలీసులకు తెలపాలని సిఐ నాగరాజు కోరారు.

## గిరిజన సమస్యల పరిష్కారానికి 'కొత్త కోణం'

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 26 ప్రభాతవార్త:**




కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత వివిధ సామాజిక వర్గాల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఈ నేపథ్యంలో గిరిజనుల సమస్యలను చర్చించుటకు 'కొత్తకోణం' అనే కార్యక్రమాలను రూపొందిస్తున్నట్లు మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తీగల చంద్రశేఖర్,ఏపి యానాది సంఘం అధ్యక్షులు చందమామల కోటయ్య ఆదివారం తెలిపారు. పట్టణంలోని పంచాయతీరాజ్ అతిథి గృహంలో ఆదివారం మాజీ మున్సిపల్ చైర్మెన్ తీగల చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు అంశాలకు సంబంధించి చర్చించారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన సంక్షేమానికి ఎన్నో పథకాలు రూపొందించి అమలు చేస్తున్నాయని అయితే ఆచరణలో అమలు జరగటం లేదన్నారు. అయితే ప్రభుత్వం గిరిజనులకు అందిస్తున్న పథకాలపై గిరిజనులకు అవగాహన లేకపోవటంతో వాటిని సద్వినియోగం చేసుకోలేక పోతున్నారని చంద్రశేఖర్ వివరించారు.ఈ సందర్భంగా ప్రభుత్వాలు కల్పిస్తున్న పథకాలు, చేయూత, అలాగే గిరిజన విద్యార్థులకు సంబంధించి విద్యాసదుపాయాలు వివరించారు. ఉద్యోగ రిజర్వేషన్‌లకు సంబంధించి వివరించారు. అయితే బాల్యవివాహాలతో పసితనంలోనే చదువుకు దూరం చేస్తున్నామని ఈ వాతావరణంలో మార్పు రావాలని సూచించారు. ముఖ్యంగా ఆడబిడ్డలకు చదివించాలన్నారు. మనకు ప్రత్యేక గిరిజన గురుకులాలు కూడా ఏర్పాటు చేసి ఉన్నారని సమావేశానికి హాజరై నియోజకవర్గంలోని గిరిజనులకు వివరించారు.చదువుకుంటే ఉద్యోగవకాశాలు మెండుగా ఉన్నాయని వివరించారు.ఈ వేదిక గిరిజన సమస్యల పరిష్కారానికి వేదికగా ఉందన్నారు.గ్రామాల్లో పడుతున్న సమస్యలను పలువురు వివరించారు. ముఖ్యంగా గిరిజన భూముల ఆక్రమణలు,ఇళ్ళ పట్టాల సమస్య, ఇప్పటి వరకు ఇళ్ళ స్థలాలు ఇవ్వకపోవటం గురించి వివరించారు. ఇక చేపల చెరువులకు సంబంధించి, అట్రాసిటి కేసులకు సంబందించి వివరించారు.కొందరు గిరిజనేతరులు గిరిజనుల సదుపాయాలను అనుభవిస్తుంటే పట్టించుకోవటం లేదన్నారు. గిరిజన పాఠశాలలో ఖాళీ సీట్లను భర్తీ చేయుటకు సంబంధించి వివరించారు.ఇక ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డెప్యూటీ ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌లు గిరిజనుల అబివృద్దికి సంబంధించి చూపుతున్న చొరవను మనం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో చంద్రశేఖర్, చందమాల కోటయ్య, వై.మునస్వామి, ఏ.రవీంద్ర, నాగరాజు, టి.సూరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నాయకుడికి నివాళి

**తొట్టంబేడు,ఏప్రిల్ 26 ప్రభాతవార్త:**



శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని తొట్టంబేడు మండలం శివనాథపాలెం గ్రామానికి చెందిన గాంధీనాయుడు రాత్రి నిద్రపోతూ తెల్ల వారుజామున ఆయన కుమార్తె నిద్రలేపితే లేవలేదు చుట్టుపక్కల వారు వచ్చి చూసి అప్పటికే ప్రాణాలు కోల్పోయాడని తెలిపారు.ఈ విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షుడు గాలి మురళినాయుడు గాంధీ నాయుడు భౌతికాయానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన కుమారుడు ధన శేఖర్ మనోధైర్యంతో ముందుకు సాగాలని ఓదార్చారు.శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి,గాలి చలపతినాయుడు చరవాణి ద్వారా ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యాన్ని నింపి,తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

## శ్రీకాళహస్తిలో వాసవి జయంతి

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 26 ప్రభాతవార్త:**



శ్రీకాళహస్తిలోని బహదూరుపేటలో వెలసిన శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో వాసవి మాత జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయంలో శ్రీ వాసవి ఆర్యవైశ్య సమాజం, వాసవి మహిళా సంఘం వాసవి యువజన సంఘం సారథ్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాలను ఓ వృద్ధ జంటను సత్కరించారు. ఆదివారం ఉదయం సుప్రభాత సేవతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అలాగే ఉత్సవాలకు అధ్యక్షుడు పతాకావిష్కరణ నిర్వహించారు. అలాగే ఆలయంలో వెలసిన మూల విరాట్టుకు షోడషాభిషేకాలు జరిపారు. కన్నులుమిరుమిట్లు గొల్పునట్లు అలంకారం జరిపారు. 9మంది బాలికలకు కన్నె పూజలను నిర్వహించారు. సాయంత్రం అమ్మవారిని మల్లెపూలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయం మల్లెపూలతో నిండింది.రాత్రి అమ్మవారికి పంచహారతులు ప్రసాదాలను అందించారు.

## తమిళబియ్యం స్వాధీనం.. ఇద్దరు అరెస్ట్

కుప్పం, ఏప్రిల్ 26 ప్రభాతవార్త



కుప్పం సమీపంలోని గుత్తార్లపల్లి గ్రామం వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా అక్రమంగా రేషన్‌బియ్యంను కర్ణాటకకు తరలిసు _న్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు గుడుపల్లె ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. తమిళనాడు రాష్ట్రం తిరుపత్తూరు జిల్లా ఆంజనేయకోయిల్‌వాటంకు చెందిన వె ట్రి (36), తోలరోడ్డుకు చెందిన సూర్య (24)లు ఓ టాటా సుమో వాహనంలో తమిళనాడు రేషన్ బియ్యం 1470కిలోల మేర తరలిస్తూ పట్టుబడ్డారన్నారు. బియ్యం విలువ రూ 34560లుగా అంచనా వేశామన్నారు. సుమోవాహనం, బియ్యంలను గుడుపల్లె తహశీల్దార్‌కు అప్పగించి నిందితులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

## మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి - డిఎస్పీ పార్థసారథి

కుప్పం, ఏప్రిల్ 26 ప్రభాతవార్త

మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని డిఎస్పీ పార్థసారథి సూచించారు. ఆదివారం రాత్రి స్థానిక డికెపల్లిలో ధైర్య స్పర్శ కార్యక్రమం, మీ భ ద్రత - మాబాధ్యత అవగాహన సదస్సును నిర్వహించారు. ఈసందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలు, బాలికల సంరక్షణకు చట్టాలు అమలు చేయడంతో పాటు ప్రత్యేక యాప్‌ను సైతం రూపొందించిందన్నారు. ఆపద సమయాల్లో వీటిని వినియోగించాలని సూచించారు. అలాగే పోక్సో చట్టం, మత్తుపదార్థాలతో కలిగే అనర్థాలు, ఆన్‌లైన్ మోసాల గురించి వివరించారు. ప్రజలు వాహనాలు నడిపే సమయంలో తప్పక హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో అర బన్ సిఐ శంకరయ్య, మాజీ సర్పంచ్ డికెపల్లి మణి, గ్రామస్తులు పాల్గొన్నారు.




## మాతృభాష తెలిస్తే ఏ భాష నైనా నేర్వవచ్చు!

**-బాలుర ఉన్నత పాఠశాలలో ప్రయోగం**



**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 26 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తిలోని బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు తీగల వెంకటయ్య సారథ్యంలో మాతృభాష తెలిస్తే ఏ భాషనైనా నేర్వ వచ్చునని' మీడియాకు తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ తెలుగుభాష తెలిస్తే మరే భాషనైనా తెలుసుకోవచ్చునని నిరూపించుటకు 15 మందితో ఓ ప్రత్యేక ప్రాజెక్టు నిర్వహిస్తున్నామన్నారు. కేవలం 26 సరళ పదాలతో ఎన్ని భాషలైనా నేర్వవచ్చు అన్నది ప్రాజెక్టు సారాంశం అన్నారు. ప్రాజెక్టులో ఎంపిక చేసిన విద్యార్థులు కేవలం 4నెలల్లో కన్నడ,తమిళం,మలయాళం భాషలను చదవటం లిపి రాయటం నేర్చుకున్నారన్నారు. ఎలాంటి ఇతర భాషల పుస్తకాలు లేకుండా వాటిని బోధించటానికి సమయం కూడా లేకుండా కేవలం తీరిక వేళల్లో ఆదివారాల్లో ఉపాధ్యాయుల సెలవుపై వెళ్ళినపుడు స్వీయ అభ్యసనద్వారా నేర్చుకునే విధంగా తర్ఫీదు ఇవ్వటం జరిగిందన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా 'మాతృభాష ఆవశ్యకతను ప్రాధాన్యతను తెలియజేయటం, మాతృభాష వస్తే చాలు ఎలాంటి కఠినమైన విద్యనైనా అభ్యసించవచ్చునని నిరూపించారు. సోమవారం మధ్యాహ్నం 3గంటలకు అధికారులు, తల్లిదండ్రులు, తమిళ, కన్నడ, మలయాళ ఉపాధ్యాయుల విద్యార్థులను పరీక్షిస్తారన్నారు.

## వీరబ్రహ్మం కాల మానం అద్భుతం

శ్రీకాళహస్తి ఏప్రిల్ 26 ప్రభాతవార్త



వీరబ్రహ్మం 333వ ఆరాధన ఉత్సవాలు ఆదివారం శ్రీకాళహస్తి పట్టణంలోని పిచ్చాటూరు రోడ్డులోని వీరబ్రహ్మం దేవస్థాన ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డగుమ్మడిపూడి దశరధాచారి ఆరాధన ఉత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి పట్టణంలోని విశ్వబ్రాహ్మణులు వారంతా కూడా ఈ ఉత్సవాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రపంచంలోనే వీరబ్రహ్మం చెప్పిన భూత, భవిష్యత్, వర్తమాన కాలాలు అందరికీ ఆదర్శనీయమని తెలిపారు. జరిగేది, జరగబోయేది, జరుగుతున్నది" అనే మూడు విషయాలను ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి బ్రహ్మంగారు అని పేర్కొన్నారు. అదేవిధంగా బ్రహ్మం మఠం దీనావస్థలో ఉండగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రినారా లోకేష్ దానిని పునరుద్ధరించాలని సూచించడం ఆనందదాయకమని తెలిపారు. అదేవిధంగా కడపలో ఉన్న విమానాశ్రయానికి బ్రహ్మంగారి పేరును నామకరణం చేయాలని కూడా చైర్మన్ దృష్టికి తీసుకెళ్లినట్లు దసరాదాచారి తెలిపారు. విశ్వబ్రాహ్మణులకు ఆలయాల పాలక మండళ్లలో అవకాశం ఇవ్వాలని కోరమని తెలిపారు.దానికి వారు సానుకూలంగా స్పందిస్తూ సీఎం దృష్టికి తీసుకెళ్తామన్నారు. అదేవిధంగా విశ్వబ్రాహ్మణులకు బ్యాంకుల్లో అప్రైజర్ ఉద్యోగాల్లో ప్రాధాన్యత ఇవ్వాలని కూడా వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అదేవిధంగా"ఆదరణ3" పథకం కింద అందించే పనిముట్లు నాణ్యమైనవిగా ఉండాలని, అవి ఎక్కువగా ఎలక్ట్రిఫికేషన్ విధానంలో ఉండాలని కోరినట్లు విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ తెలిపారు ఈ కార్యక్రమంలోచంద్రచారి, గుణశేఖరాచారి, రమణాచారి, శ్రీమంతులు నాగేంద్రచారి, ఆనందాచారి, చంద్రరమణ మహిళలు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యులకు అభినందనలు

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 26 ప్రభాతవార్త:**

శ్రీకాళహస్తిలోని ఆర్యవైశ్యులకు మాజీ శాసనసభ్యుడు బియ్యపుమ ధుసూధనంరెడ్డి ఆదివారం అభినందనలు తెలిపారు. వాసవి అమ్మవారి ఆత్మార్పణం దినోత్సవం సందర్భంగా ఆర్యవైశ్యులు అమ్మ వారికి భక్తి శ్రద్ధలతో పూజలు జరపటం అమ్మవారికి అభిషేకాలు ప్రత్యేకాలంకారాలతో ముస్తాబు చేయటం వారి భక్తి ప్రవృత్తులకు నిదర్శనం అన్నారు. అమ్మవారికి వారికి సకల సౌఖ్యాలను ప్రసాదించాలని మధుసూధనరెడ్డి ప్రార్థించారు.

## చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలకు శ్రీకారం.

**శ్రీకాళహస్తి రూరల్,ఏప్రిల్ 26 ప్రభాతవార్త:**



శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న శ్రీదేవి,భూదేవి సమేత చెన్నకేశవ స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారం అంకురార్పణతో ప్రారంభమ య్యాయి. ఇక్కడ ఉత్సవాలకు సంబంధించి స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ఆదేశాలతో ధర్మకర్తల మండలి చైర్మెన్ కొట్టెసాయి ప్రసాద్, ఆలయ ఇఓ బికె వెంకటేశులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఇక్కడి ఏర్పాట్లను ప్రత్యకంగా పర్యవేక్షించారు. చారిత్రక ప్రసిద్ధి చెందిన చెన్నకేశవ స్వామి ఆలయం అభివృద్ధికి శ్రీకాళహస్తీశ్వరాలయం స్థానిక శాసనసభ్యుడు సూచనలతో చేపట్టారు. ఆదివారం అంకురార్పణ కార్యక్రమాలకు ఉభయదారుడుగా గ్రామానికి చెందిన కాపిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి ఉన్నారు.

### ఉత్సవాల వివరాలు:

శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ఊరందూరు గ్రామంలోని చెన్నకేశవ స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలకు సంబంధించి ఆలయ ఇఓ బికె వెంకటేశులు ఇలా తెలిపారు. ఆదివారం అంకురార్పణతో శ్రీకారం చుట్టూ బ్రహ్మోత్సవాలలో 27న ధ్వజారోహణం హంసవాహన సేవ ఉంటుందన్నారు. కాగా ఆగస్టు 28న తిరువాచ్చి ఉత్సవం శేష వాహనం ఉంటుఉందన్నారు. ఏప్రిల్ 29న తిరువాచ్చి ఉత్సవం హనుమంత సేవ,30న సూర్యప్రభ ఉత్సవం సింహావాహన సేవ, మే 1న గిన్నెబిక్ష-మోహిని ఉత్సవం గరుడ సేవ, 2 తిరువాచ్చి ఉత్సవం కళ్యాణోత్సవం,గజవాహన సేవ, 3న వసంతోత్సవం, రథోత్సవం, 4న తిరువాచ్చి ఉత్సవం పల్లకి సేవ, 5న పార్వేట ఉత్సవం అశ్వవాహన సేవ, ధ్వజావరోహణం, 6న శాంతి అభిషేకం ఏకాంత సేవ నిర్వహించబడుతుందని వివరించారు.

### అనుబంధ ఆలయాలకు అధిక ప్రాధాన్యత:

శ్రీకాళహస్తీశ్వరాలయం పర్యవేక్షణలో ఉన్న అనుబంధ ఆలయాలకు సంబంధించి అక్కడ నిర్వహించే ఉత్సవాలకు సంబంధించి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని శాసనసభ్యుడు సుదీర్‌రెడ్డి వివరించారు.ఇటీవల జరిగిన పలు ఉత్సవాలకు సంబంధించి ప్రత్యేక చర్యలు తీసుకున్నాము.
ఆలయానికి సంబంధించిన శివాలయాల్లో శివరాత్రి ఉత్సవాలకు ప్రత్యేక ఏర్పాట్లు చేసామన్నారు. అంతేకాక శ్రీకాళహస్తీశ్వరాలయానికి పట్టణంలోనూ, పరిసర గ్రామాల్లోని శైవాలయాలకు గుర్తింపు ఇచ్చామన్నారు. దత్తత గ్రామాల్లో ఆలయాలకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు.నిధుల కేటాయింపు,అలాగే దిట్టం విషయంలోనూ ప్రత్యేక గుర్తింపు ఇవ్వాలని సూచించామన్నారు.
అనుబంధ ఆలయాల్లో ఉత్సవాలకు ఆలయం నుంచి ఓ ఎఇఓ,గుమాస్తాను నియమించామన్నారు.